# ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి



16లో...

**వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య**

ప్రభాతవార్త,మట్టెవాడ : పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గ ఓటర్ జాబితా తయారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులకు గతంలో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 26, జనవరి 2024 16 పేజీలు


# ఓటు వజ్రాయుధం లాంటిది

వివరాలు 16లో..

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్, ప్రభాతవార్త

ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమంగా ఉపయో గించుకోవాలని మహబూబా బాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. వయోవృద్దులకు, దివ్యాంగులకు ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించుకునేందుకు సులభత రమైన మార్గాలను తీసుకుంటున్నట్లు తెలిపారు. జాతి, కులం, మతం వంటి తారత మ్యాలు లేకుండా ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునే విధంగా భారత ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఓటు విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం 18సంవ త్సరాలు నిండిన యువ

వివరాలు 16లో..



# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

- విద్యుత్‌కాంతులతో విరజిమ్ముతున్న ప్రభుత్వ కార్యాలయాలు
- ఖిలా వరంగల్ కుష్మాల్ ఆవరణలో కలెక్టర్ జెండా ఆవిష్కరణ
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

ప్రభాతవార్త, వరంగల్ : జిల్లాలో గణతంత్ర వేడు కలకు అధి కారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యా లయలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఖిలా వరంగల్ కుష్మాల్ ఆవరణలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కుష్మాల్ ఆవ రణలో ఉదయం 9 గంట లకు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్

9 పేజీలో...



# ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలి




16 పేజీలో...

**వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య**

**జిల్లాలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం**

ప్రభాతవార్త, వరంగల్ : ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని ఓటరు నమోదు శాతాన్ని పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వరంగల్ ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ ఫర్ ష్యూర్' పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఫలితంగా సుమారు 20వేల మంది యువ ఓటర్లు ఓటు హక్కు నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. అలాగే జిల్లా సీనియర్ సిటిజన్స్ 13వేల వరకు ఉన్నారని, వీరు కూడా తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటింగ్ శాతం పెంచారని అభినందించారు, రానున్న ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వచ్చే ఎనికల్లో ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.

# గోలిసోడా... గోవిందా...

- ప్రస్తుతం కనిపించని వైనం
- కూల్‌డ్రింక్స్ పుణ్యమా అని పలువురు ఉపాధికి దూరం
- కూలీలుగా మారి బతుకుతున్న వైనం

ప్రభాతవార్త-పరకాల: దశాబ్దాల పాటు కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల దాహం తీర్చిన గోలిసోడా దాదాపు కనుమరుగైంది. మార్కెట్లోకి వెల్లువెత్తిన కూల్‌డ్రింక్స్ పుణ్యమా అని గత కాలపు తీపి గురుతుగా మిగిలిపోయింది. ప్రస్తుతం ఎక్కడో తప్ప గోలీసోడా కనిపించడం లేదు. ఫలితంగా గతంలో గోలిసోడాలను విక్రయించి పొట్టపోసుకున్న కుటుంబాలు ఆగమయ్యాయి. ఒకప్పుడు దర్జాగా

# వాహనదారులు తప్పక నియమ నిబంధనలు పాటించాలి

- జిల్లా అదనపు ఎస్పి నరేష్ కుమార్
- అంబేడ్కర్ కూడలిలో పోలీసుల కార్డెన్‌సర్చ్, ప్రత్యేక డ్రైవ్
- మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు



2లో..

భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త

వాహనదారులు తప్పక నియమనిబంధనలు పాటించాలని జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్

# మంత్రి దామోదర్‌ను కలిసిన మిద్దెపాక

## మాదిగ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం

ఐనవోలు,ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దెపాక రవీందర్ మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంత్రి స్వగృహంలో ఆయనను మిద్దెపాక రవీందర్ కలిసి మాదిగ ప్రజాప్ర తినిధుల ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన



ప్రతాన్ని అందించారు.ఫిబ్రవరి 7న హైద రాబాద్‌లోని రవీంద్రభారతిలో పార్టీలకు అతీతంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమేళనానికి హాజరు కావాలని మంత్రిని కోరారు. మాదిగలు అన్ని రంగాల్లో అణిచివేతకు గురై నేటికీ మాదిగ అనే వివక్ష చూపడం, వారిపై జరిగే దాడు లపై తదితర అంశాలపై సమ్మే ళనంలో చర్చించ నున్నట్లు సంఘం వ్యవస్థా పకులు రవీందర్ తెలిపారు మంత్రిని కలిసిన వారిలో సంఘం నాయ కులు ధర్మారపు శ్రీనివాస్, సూ రారపు నిరంజన్, వశపాక నరసింహ, నాగరాజు తదితరులు ఉన్నారు.

# వాహనదారులు తప్పక నియమ నిబంధనలు పాటించాలి

మొదటి పేజి తరువాయి :

అన్నారు. భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో పోలీసులు ప్రత్యేక వాహన డ్రైవన కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పత్రాలు లేని వాహనాలను ఠాణాకు తరలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ పాల్గొన్నారు. సుమారు 300వాహనాలను ఆపి తనిఖీలు చేసిన పోలీసులు 46ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో చిట్యాల సిఐ వేణుచందర్, భూపాలపల్లి ఎస్సై శ్రావన్, సంధ్యారాణి, గణపురం, మొగుళ్లపల్లి ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# చౌటుప్పల్ కోర్టుకు పక్కా భవనాన్ని మంజూరు చేయాలి


చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని కోర్టుకు పక్కా భవన నిర్మాణం చేపట్టాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్ అధ్యక్షతన గురువారం సమావేశమైన ప్రతినిధులు పలు అంశాలపై సమీక్షించి పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రధానంగా పక్కా భవనం, కోర్టు పరిధిలోకి చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, భూదాన్‌పోచంపల్లి మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా అడిషనల్ కోర్టు ఉండాలని తీర్మాణించారు. రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న చౌటుప్పల్‌కు అదనపు కోర్టు మంజూరు చేస్తూ అందుకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ బాడీ జాయింట్ సెక్రటరీ జెల్లా రమేష్, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ శశిధర్, లైబ్రరీ సెక్రటరీ జక్కర్తి శేఖర్, డైరెక్టర్ స్వాతి, సీనియర్ న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, రాపోలు వేణు, కొలను అయోధ్య, సత్యనారాయణ, బడుగు శ్రీకాంత్, రాగవేందర్, జంగయ్య, ఎండి.ఖయ్యూంపాషా తదితరులున్నారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతామని మేరకు కస్తూరిబా గాంధీ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిధిలావస్థకు చెరుకున్నటువంటి భవనాలు ఆయన పరి శీలించారు. స్లాబ్ మరమ్మత్తులను చేయించడం జరుగుతుందని, తాగునీటి సమస్యను పరిష్కరించేంతకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీ, రంగులు వేయడం తదితర సమస్యలను సత్వరం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రామచందర్‌రావు, స్థానిక కౌన్సిలర్ సుల్తాన్ రాజు, నాయకులు తోర్పునూరి రవిగౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ భవాని తదితరులున్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గురువారం విన్నవించారు. పట్టణంలో మంచినీటి సమస్య, వీధి కుక్కల, సమస్య, కోతుల సమస్య, పందుల బెడద నిర్మూలన చేయాలన్నారు. ఈ విషయాలపై మున్సిపల్ కార్యాలయంలో సైదులుగౌడ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు వనజ అనిల్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, అంతటి విజయలక్ష్మి బాలరాజుగౌడ్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్ తదితరులున్నారు.

# నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ నేడు మండలకేంద్రంలో జరిపే ర్యాలీ,నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. ఈవ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిపే ట్రాక్టర్, సైకిల్ మోటార్ల ర్యాలీలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

# మల్లిఖార్జున ఖర్గేచే బాలాజీకి సన్మానం

నెల్లికుదురు, జనవరి 25, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లేవల్‌లో కష్టించి మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపులో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఓట్లు వేయించడానికి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,మండలంలోని రతిరాం తండాకు చెందిన నాయకులు గుగులోతు బాలాజీ నాయక్‌ను, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే మురళినాయక్,జిల్లా అధ్యక్షుల భరత్ చందర్ రెడ్డిలచే హైద్రాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్‌లేవల్ కార్య కర్తల సమావేశంలో తనను సన్మానించినట్లు బాలాజీ నాయక్ తెలిపారు.

# కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా అధ్యక్షులు

## గంటా రవికుమార్

పోచమ్మ మైదాన్, జనవరి 25, ప్రభాతవార్త





కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖమంత్రి, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగారపు కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యాలయం, నాంపల్లిలో, అలాగే బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ వారి నివాసంలో కలిశారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా తనకు బాధ్యతలు కల్పించినందుకుగాను గంటా రవికుమార్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

హోలియా, ప్రభాతవార్త. జనవరి 25:

జాతీయ ఓటరు దినోత్సవాన్ని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ వంటెపాక యాదయ్య మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, ఓటు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని, ఓటరు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవడం ద్వారా ప్రజలకు సుస్థిర , సమర్ధవంతమైన పాలన అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్‌ను నిర్ణయించే రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ సీహెచ్ రాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి సస్పెండ్

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యంగా రించారు. లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా పనిచేస్తూ డిప్యూటేషన్‌పై ఉన్నతాదికారులు దండుమల్కాపురం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలకు ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి పంపించారు. పాఠశాలకు సరిగ్గా హాజరు కాకపోవడం, విద్యాబోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు చేపట్టిన విచారణ కమిటీ నివేదికల ఆదారంగా గురువారం సదరు ఉపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఇఒ శ్రీధర్ తెలిపారు. అదే విధంగా డిప్యూటేషన్‌పై వచ్చిన ఉపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డితో సేవలు వినియోగించుకోవడంలో, పాఠశాలకు సరిగ్గా రాకపోవడం తదితర విషయాలను గోప్యంగా ఉంచి ఉన్నతాధికారులకు తెలియపర్చనందుకు గాను మలా 2పురం ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్‌కు చార్జిమెమోను జారీ చేసినట్లు ఎంఇఒ శ్రీధర్ తెలిపారు.

# ఇచ్చిన అప్పు అడిగినందుకు హత్య

**గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త**

ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వమని అడిగిన పాపానికి హత్యకు గురైంది ఓ వృద్ధురాలు. ఈ సంఘటన మండలంలోని బిస్స కోబల్‌తండా శివారు మూడు గుడిశెలతండాలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. మూడు గుడిశెలతండాకు చెందిన తేజావత్ ఈరమ్మ అనే వృద్ధురాలు అదే తండాకు చెందిన వృద్ధుడు తేజావత్ స్వామికి రూ.500 అప్పుగా ఇచ్చింది. కాగా తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని మూడు రోజులుగా స్వామిని ఒత్తిడి చేసింది. కాగా తనను డబ్బులు ఇవ్వమని ఒత్తిడి చేయడమే కాకుండా ఇంట్లో వాళ్ల ముందు కూడా దుర్భాషలాడుతున్నదన్న కోపంతో బుధవారం రాత్రి తన ఇంట్లో



ఒంటరిగా నిద్రిస్తున్న ఈరమ్మ (58)పై దాడి చేసిన స్వామి ఆమె గొంతు నులిమి హత్య చేసాడు. కాగా మృతురాలి కుమారుడు వీరన్న ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.

# భర్త వేదింపులకు భార్య బలి

**చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త**

కట్టుకున్న భర్త కడవరకు ఉండాల్సింది పోయి శారీరకంగా, మానసికంగా హింసించి విచక్షణ రహితంగా కొట్టడంతో అభం శుభం తెలియని భార్య అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోయిన సంఘటన మండలంలోని జల్లి గ్రామ తండాలో గురువారం ఉదయం వెలుగుచూసింది. స్థానికులు, బంధువులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముగ్ధుంపురంతండాకు చెందిన స్వరూప(43)ను జల్లి తండాకు చెందిన జరుపుల ప్రవీణ్‌కు గత 24 సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం జరిపించారన్నారు. వీరికి వంశీ, చందన అనే ఇద్దరు సంతానం ఉన్నారన్నారు.



తప్పతాగి రావడంతో గత కొంత కాలంగా ఇంట్లో కుటుంబ కలహాలు వచ్చేవన్నారు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు సైతం నిర్వహించారన్నారు. గత ఐదు నెలల క్రితం కొడుకు వివాహం చేసుకోగా ఇదే విషయంపై ఇంట్లో మరోసారి గొడవలు వచ్చాయన్నారు. బుదవారం రాత్రి మరోసారి కుటుంబ కలహాలు వచ్చాయన్నారు. దీంతో భర్త ప్రవీణ్ తీవ్రంగా కొట్టి హింసించాడన్నారు. దీంతో వేదింపులు భరించలేక మనస్థాపానికి గురైన స్వరూప పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిందన్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందిందన్నారు. మృతురాలి తండ్రి భూక్య మల్లికాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

భర్త కొట్టడం వల్లనే మృత్యువాత....?

కాగా భర్త ప్రవీణ్ విచక్షణ రహితంగ కొట్టడం మూలంగానే స్వరూప మృతిచెందిందని ఆమె బంధువులు ఆరోపిస్తున్నారు. మృతిపై పలు అనుమానాలు ఉన్నాయంటున్నారు. ఆమె మృతిచెందాక ప్రవీణ్ నోట్లో పురుగుల మందు పోసి ఉంటాడని వారు అంటున్నారు. కాగా ఇందుకు భాద్యుడైన భర్త ప్రవీణ్ పోలీసుల అదుపులో ఉన్నట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు



**ప్రభాతవార్త–బాలసముద్రం:**

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని యువ ఓటర్స్ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లతో ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఇందులో భాగంగా హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ యూనివర్శిటీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కాలేజ్ రిజిష్టర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు గాదె రాంబాబు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సుంకరి శ్రీరాం రెడ్డి, 57వ డివిజన్ అధ్యక్షులు మధుచంద్ర యాదవ్, జిల్లా నాయకులు అరణ్య రెడ్డి, యువమోర్చ జిల్లా నాయకులు వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్‌భవన్‌లో విందుకు ఆహ్వానం అందుకున్న సర్పంచ్, ఎంపిడివో

**పర్వతగిరి, జనవరి 25, ప్రభాతవార్త**

తమిళసై సౌందర రాజన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగారాజ్‌భవన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఆహ్వానం అందుకున్న మంగ్త్యతండా గ్రామ సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, మంగ్త్యతండా గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలంతా సమిష్టి కృషితో, వర్షపు నీటిని ఒడిసి పట్టి అమృత్ సరోవర్ అనే నీటి కుంటను నిర్మించుకున్నారు. ఈ అమృత సరోవర్ ద్వారా భూగర్భ జల నిల్వలు పెరిగి వ్యవసాయంతో పాటు పశువులు, జంతువులకు నీటి కొరత తీరింది. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆగస్టులో ప్రసారమన మన్‌కి బాత్ కార్యక్రమంలో మంగ్త్యతండాలోని అమృత్ సరోవర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అమృత్‌సరోవర్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్‌కు, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్‌కు గవర్నర్ తేనేటి విందుకు ఆహ్వానం వచ్చింది. తేనీటి విందుకు ఆహ్వానం రావడం సంతోషకరమని, అమృత్‌సరోవర్ నీటి కుంట నిర్మాణానికి కారణమైన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు సర్పంచ్, ఎంపిడివో అభినందనలు తెలిపారు.

## టిపిసిసి రాష్ట్రస్థాయి బూత్ కమిటీ సదస్సుకు తరలిన నాయకులు



**ప్రభాతవార్త- సుబేదారి:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ సమావేశానికి వెళ్ళే బస్సులను జెండా ఊపి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్ ప్రారంభించారు. హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే టిపిసిసి రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ సదస్సుకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి వెళ్ళే బస్సులను జిల్లా గ్రంధ్రాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ జెండా ఊపి బసుసలను ప్రారంభించారు. ఈ సదస్సుకు బూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్పొరేటర్లు బయలు దేరారు.

## హజ్రత్ అలీ పుట్టి రోజు వేడుకలు

**పరకాల, జనవరి 25, ప్రభాతవార్త**



పరకాల పట్టణంలోని ఈద్గా మసీదు వద్ద హజ్రత్ అలీ పుట్టినరోజు వేడుకలను గురు వారం వైభవంగా నిర్వహించారు. స్థానిక అశుర్‌ఖానహస్సేనీ అలం పీఠాధిపతి పరకాల పట్టణానికి వచ్చిన జనం పాయసాన్ని స్వీకరించడం గమనార్హం. కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఇది మతసామరస్యానికి ప్రతిక అని హమిదుల్లా షరీఫ్ అలియాస్ ఏజాజ్ తెలిపారు. జామా మసీద్ వద్ద గల ఆశుర్‌ఖాన వద్ద అన్నదాత కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## మొక్కులు తీర్చుకున్న ముగ్దంపురం ఎంపీటీసీ,మహిళా నాయకులు

**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**



గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి,గౌరవ నీయులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలవాలని మా యొక్క ముగ్ధుంపురం గ్రామదేవతలైన బొడ్రాయి,కనక దుర్గమ్మ, పెద్దమ్మతల్లి,పోచమ్మతల్లి,బీరన్న దేవతలను కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, మహిళా నాయకులు మొక్కు కోవడం జరిగింది. మమ్ములను కరుణించి,మా మొక్కులను తీర్చిన దేవతలకు గురువారం పట్టువస్త్రాలతో,పసుపు కుంకుమలతో,గాజులతో,పూలతో దేవతలను అలంకరించి అమ్మవార్లకు రెండు గొర్రెలను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ చీకటి స్వరూప, వార్డు సభ్యులు వెలదండి భారతి మధు, కోల మధులత, నాంపల్లి రజిత, కుండె విజయ, కోల అనసూర్య, కోల మౌనిక, మామిడాల రమ, పంతంగి రమ, భైరగాని వెంకటలక్ష్మి, తాడేం సరోజన, అల్లి కల్పన, కోల వసంత, పైడిపల్లి బావని, కొల సమ్మక్క, ఇస్లవత్ అమృత, రమ, నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సార్‌కు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వడం అభినందనీయం




**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

జేఏసీ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ కోదండరామ్‌కు రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ఎమ్మెల్సీ కోటలో అవకాశం ఇవ్వడం అభినందనీయమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం కోదండరామ్‌సార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు బానా సంచాపేల్చి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిషలు ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆకుల సాంబారావు, మామిండ్ల ఐలయ్య, బట్టు సాంబయ్య, పప్పురవి, పోచాలు, పల్లికొండ రవి, అగస్టిన్, దామ రవి, సమ్మయ్య, దేవేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాక్‌పీస్‌పై రిపబ్లిక్‌డే ఉత్సవాల చిత్రీకరణ

**చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త**





మండల కేంద్రంలోని సిద్దార్థ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు చాక్పీస్‌పై రిపబ్లిక్ డే ఉత్సవాలను చిత్రీకరించారు. ఇదే పాఠశాలకు చెందిన కాచవరపు సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాక్‌పీస్‌పై 75వ రిపబ్లిక్‌డే వేడుకలకు స్వాగతం పలకుతూ వీరజవాన్‌తో పాటు త్రిర్ణ పతాకం శాంతికి ప్రతిరూపమైన పావురంను తన మైక్రో ఆరోటచిత్రీకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమెను సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డితో పాటు హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

# జల్సాలకు అలవాటు పడి కాఫర్ వైర్ దొంగతనాలు..!

-అంతర్ జిల్లా ట్రాన్స్‌ఫార్మర్‌ల కాపర్ వైరు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

-నిందితులను రిమాండ్‌కు తరలించిన మహదేవపూర్ పోలీసులు

-స్వాధీనపర్చుకున్న వాహనాలు, సెల్‌ఫోన్‌లు, రాగి వైరు, పానాలు

-నేరస్థులంతా ఒకే సామాజిక వర్గం వారే



**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 25, ప్రభాతవార్త**

అంతర్‌జిల్లా ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైరు దొంగలను అరెస్ చేసి నేరస్థులను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెలితే.. జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని నిర్ణయించుకొని పంట పొలాల్లోని ఎలక్ట్రిక్ ట్రాన్స్ ఫార్మర్‌లను పానాలతో విప్పి అందులోని కాపర్ వైర్‌ను అమ్మి సొమ్ము చేసుకునే ఆలోచనలో భాగంగా మహదేవపూర్ మండంలోని బ్రాహ్మణపల్లి, సూరారం, ఎలి కేశ్వరం, మెట్‌పల్లి గ్రామాల శివారులోని ట్రాన్స్ ఫార్మర్‌లను అదేవిధంగా కాటారం మండలంలోని మూడు గ్రామాల శివారులలో, గణపురం మండలంలోని రెండు ప్రాంతాలలో గల పంట పొలాల్లోని ఎలక్ట్రిక్ ట్రాన్స్ ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్‌వైర్‌ను దొంగలించి అమ్మిన ఐదుగురు నేరస్థులను మహదేవపూర్ పోలీసులు అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు కాటారం డిఎస్పీ గద్దం రామ్మో హన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, మహదేవపూర్ ఎస్సై కొట్టే ప్రసాద్‌లు తెలిపారు. ఈమేరకు పోలీసులు నేరస్థుల వివరాలను వెల్లడించారు. కాటారం మండల గూడురు గ్రామానికి చెందిన దుర్గం బాలరాజు, భూపాలపల్లి మండలం జంగేడు గ్రామానికి చెందిన చీమల ప్రవీణ్, మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గోమాస దేవరాజు, కాటారం మండలం గూడురు గ్రామానికి చెందిన దుర్గం రాజబాబు, భూపాలపల్లికి చెందిన రావుల అనిల్‌గా తెలిపారు. కాగా వారి వద్ద నుండి రెండు ఆటోలు, ఒక ద్విచక్ర వాహనం, 4సెల్‌ఫోన్‌లు, 58కిలోల రాగి వైరుతో పాటు పానాలను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నేరస్థులు ఎంతటి వారైనా సరే చట్టం చేతికి చిక్కాగా తప్పదని, యువల జాల్సలకు అలవాటు పడి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ సన్మారంగలో నడిచి భావితరాలకు దిక్సూచిగా సాగి అందరి కలలను నెరవేర్చాలని వారు తెలిపారు.



## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి



**మల్హర్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోపి పెద్దతూండ్ల శివారులోని వరి పొలాలను గురువారం మండల వ్యవసాయాధికారి అత్తే సుధాకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉన్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. దీని నివారణ చర్యల్లో భాగంగా లామ్డా సైహాలోత్రిన్ 400ఎంఎల్/ఎకరానికి లేదా క్లోరొంతనీ ప్రోల్ 60ఎంఎల్ ఎకరానికి లేదా క్లోరోపైరిపాస్ 50%ఈసి 500ఎంఎల్/ఎకరానికి లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గులికలు ఎకరానికి 8కేజిస్ వాడి దీని ఉధృతి తగ్గించవచ్చని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

-మహదేవపూర్ తాసీల్దార్

-ఓటరు అవగాహనపై ర్యాలీ



**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 25, ప్రభాతవార్త**

18సంవత్సరాలు నండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు జాబితాలో నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని మహదేవపూర్ తాసీల్దార్ లక్ష్మీరాజయ్య అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మహదేవపూర్ మండలకేంద్రంలో ఓటరు అవగాహన ర్యాలీని మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళశాల నుండి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకొని, ప్రతి 5సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుం టుందని అన్నారు. 2011నుండి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుం టున్నామని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో పేద, ధనిక చేయడం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు సమానమైన హక్కుగా పొం దుతున్నారని, భారతదేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమ యంలో సక్రమంగా ఓటు హక్కు వినియో గించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**మల్హర్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళశాలలో గురువారం జాతీయ ఓటరు దినోత్స వాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడారు. ఓటు హక్కు అనేది మనకు రాజ్యాంగం కల్పించినటువంటి వజ్రాయుధం, బ్రహ్మస్త్రంలాంటిదని, అర్హులైనటువంటి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు వెంకటరెడ్డి, కరుణాకర్, స్వరూపరాణి, నరేష్, రమేష్, భరత్ రెడ్డి, రవి, జైపాల్, ఉమామహేశ్వరి కళశాల సిబ్బంది వరి, షబ్బీర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు సామాన్యుని హక్కు

-మల్హర్‌రావు తాసీల్దార్ పి.శ్రీనివాస్



**మల్హర్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు అని తహశీల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు తాసీల్దార్ కార్యాలయం ముందు సిబ్బందితో, పౌరులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయినా ఓటును ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సరిత, టైపిస్టు సునీత, జూనియర్ అసిస్టెంట్ మహేష్, పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల



**కాళేశ్వరం, జనవరి 25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని గురువారం మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పూజారులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. వారివెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మాజీ ధర్మకర్త కొండ్ర ఒగేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ముఖ్య ఆర్థిక వనరుగా పర్యాటక రంగం

**ఎద్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :**

ముఖ్య ఆర్థిక వనరుగా పర్యాటకం అని కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ అన్నారు. విశ్వవిద్యాలయ చరిత్ర టూరిజం విభాగ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి విభాగాధిపతి డాక్టర్ ఎం.బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను, పరిశోధకులను, బోధనా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశ పర్యాటకం చాలా గొప్పదని, మనకున్న తీరప్రాంతంతో బీచ్ టూరిజం అభివృద్ధి చేయవచ్చునని, మనకున్న ప్రాచీన దేవాలయాలతో టెంపుల్ టూరిజం, గిరిజన జాతరలతో ముఖ్యంగా సమ్మక్క సారలమ్మ జాతర సహజ సిద్ధమైన నది లతో కూడా పర్యాటకులను ఆకర్షించవచ్చునన్నారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్, డాక్టర్ కె.వి.ఎస్.నరేందర్, డాక్టర్ ఎం.కృష్ణ సుమంత్, డాక్టర్ కె.నాగేశ్వర్‌రావు, డాక్టర్ బి.శ్రీధర్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## చిరుతల రామాయణ బృందాన్ని సన్మానించిన సర్పంచ్ వసంత-మోహన్ రెడ్డి



**కాళేశ్వరం, జనవరి 25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గత వారం రోజుల నుండి కట్టెకోలా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుతల రామాయణం గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి చిరుతల రామాయణ బృందానికి శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. వారివెంట కాళేశ్వర దేవస్థానం ధర్మకర్త అడప సమ్మయ్య, మాజీ ధర్మకర్త కొండ్ర ఒగేష్ గౌడ్, గాడిపెల్లి నారాయణ, సాయి తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరంలో గోదావరి నది హరతి



**కాళేశ్వరం, జనవరి 25, ప్రభాతవార్త**

కాళేశ్వరంలోని త్రివేణి సంగమ గోదావరి వద్ద దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి మాసంలో పౌర్ణమిన గోదావరి నది హరతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే గురువారం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలు, వేద మంత్రములతో గోదావరి త్రివేణి సంఘమం వద్ద నది హరతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.




# ఘనంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25
ప్రభాతవార్త :

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కేయూ ఫార్మసీ కాలేజ్ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా మంత్రి రాజనర్సింహా మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ అంటే ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వారికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఎస్సీ సంక్షేమంకోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది కానీ గత పదిసంవత్సరాల నుంచి గత ప్రభుత్వం వేలకోట్ల నిధులను దారి మళ్లించి దుర్వినియోగం చేసి ఎస్సీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా వారి సంక్షేమానికి వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలకు నిధులను కేటాయించి దాని ద్వారా వారిని అభివృద్ధి పథం వైపు నడిపించే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం నిధుల దుర్వినియోగంతో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. ఈకార్యక్రమానికి ఆచార్య సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ కేయూ ఆధ్వరనయంలో ఆయు ర్వేదిక్ కాలేజెస్ కాకతీయ మెడికల్ కాలేజ్, అగ్రికల్చర్, యూనివర్శిటీ వెటర్నరీ యూని వర్శిటీ, జాతీయ సాంకేతిక విద్యాసంస్థ లనుంచి సుమారు 80మందికి పైగా వరంగల్ నుంచి మాత్రమే మొత్తం వేయిమందిపైగా మేధావులు హాజరయ్యారు. అందులో డాక్టర్ కమలాకర్, డాక్టర్ నరేందర్, డాక్టర్ త్రివేణి, డాక్టర్ రాజమోహన్, డాక్టర్ దీపా, డాక్టర్ శ్రీదేవి, ప్రొఫెసర్ మాలవి, ప్రొఫెసర్ లావణ్య, అంజలి, డాక్టర్ వేణు, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్‌రావు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్



విజయ్, డాక్టర్ అన్వేషిని, డాక్టర్ మోహన్‌రావు, డాక్టర్ బొంగు రమేష్, డాక్టర్ కవి రమేష్; డాక్టర్ సీమ శ్రీనివాస, ఆచార్య రామచంద్రం, ప్రొఫెసర్ రాజ్‌కుమార్, ప్రొఫెసర్ కనకరత్నం, ఆచార్య దయాకర్ పాల్గొని విజయవంతం చేశారు.

# నవయువ ఓటు- నవభారత నిర్మాణానికి తోడ్పాటు

**- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ**

ప్రభాతవార్త– సుబేదారి:

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 5వేల కేంద్రాల్లో నిర్వహించిన నమో నవమత దాత సమ్మేళనం (యువ ఓటర్స్ సమ్మేళనం)లో నవయువ ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లతో ప్రధాని నరేంద్రమోడి వర్చువల్‌గా ప్రసంగించారు. ఇందులో భాగంగా హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. విలువైన ఓటుతో రాబోయే 25 సంవత్సరాల దేశ ప్రగతికి పునాది వేయాలని, వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో భాగస్వామ్యం కావాలని, సుస్థిర ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని ప్రధాని నరేంద్రమోడి యువతను కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగినది భారతదేశం, ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఎన్నికల సంఘం తరుపున నూతన ఓటర్ల నమోదు కొరకు ఈ రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరు కూడా వారి వివరాలను ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. ఈదేశ భవిష్యత్తు యువతదే కాబట్టి దేశ అభివృద్ధిలో యువతదే కీలక పాత్ర ఈ దేశాన్ని ప్రపంచంలో ముందుంచడానికి యువత ముందు డాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కాలేజ్ రిజిస్ట్రర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కనీవనర్



కందగట్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు గాదె రాంబాబు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సుంకరి శ్రీరాంరెడ్డి, 57వ డివిజన్ అధ్యక్షులు మధుచంద్రయాదవ్, జిల్లా నాయకులు అరణ్యరెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నేత ఆచార్య కోదండరాంకు ఎమ్మెల్సీరావడంపట్ల సంబరాలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25
ప్రభాతవార్త :

ఉద్యమ నేత ఆచార్య కోదండరాంకు ఎమ్మెల్సీరావడంపట్ల పూలే ఆశయ సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం కేయూ క్రాస్‌రోడ్డులో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంతోషాన్ని వ్యక్తంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాంతి దూత ఆచార్య కోదండరాంకు రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవిని నామినేటెడ్ చేయడంపట్ల



చాలా సంతోషం వ్యక్తం చేసి మేధావులైన నటువంటి కోదండరాం లాంటివారిని, అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించినటువంటి ఎందరో మేధావులకు ఈరకంగా వారికి సముచిత స్థానం కల్పించడం తెలంగాణ అమరవీరుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుండడం శుభసూచకమన్నారు. కార్యక్రమంలో కేయూ జాక్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ మంద వీరస్వామి, పూలే ఆశయ సాధన సమితి నాయకులు డాక్టర్ నల్లనిశ్రీనివాస్, డాక్టర్ కొట్టె భాస్కర్, అప్పని సతీష్, బొల్ల వీరప్రతాప్, డాక్టర్ వంగాల సుధాకర్, డాక్టర్ నాగేశ్వర్‌రావు, తాళ్లపల్లి నరేష్, గుండేటి సుమన్, డాక్టర్ వి.శివ, నాగయ్య, ఆర్.రామమూరినత, నీలం ప్రనూప్,సురేష్‌నాయక్, వెంకటేశ్, శివకృష్ణ, ప్రభాకర్, వినయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25
ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ బీకాం బీఎస్సీ చదువుతున్న విద్యార్థులకు గతనెలలో నిర్వహించిన మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.మల్లారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఇందులో బీఏ బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ మొదటి సెమిస్టర్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 1220, పరీక్షకు హాజరైన విద్యార్థులు 1172, పాసైన విద్యార్థులు 464 (39.59శాతం) ఉన్నారు. అదేవిధంగా మూడవ సెమిస్టర్ బీఏ బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 1050, పరీక్షకు హాజరైన విద్యార్థులు 1006, పాసైన విద్యార్థులు 423 (42.05శాతం) ఉన్నారు. ఐదవ సెమిస్టర్‌లో బీఏ బీకాం, బీఎస్సీ, బీఏ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 820, పరీక్షకు హాజరైన విద్యార్థులు 780, పాసైన



విద్యార్థులు 492 (63.08శాతం)మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఫిబ్రవరి 12వ తేదీ వరకు రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజు, సహాయక రిజిష్టర్ సరళదేవి, పరీక్షల విభాగం అధికారులు డాక్టర్ గిరిప్రసాద్, కళాశాల పీఆర్వో డాక్టర్ ఆదిరెడ్డి, అన్నివిభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేయూ మొదటిగేటు ముందు నిరసన



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయక విశ్వవిద్యాలయం కు సంబంధించిన వంద ఎకరాల భూమిని రాష్ట్ర హైకోర్టుకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కేయూ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధానకార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రికల్చర్ యూనివర్శిటీ యొక్క వంద ఎకరాల భూమిని తెలంగాణ హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తు విడుదల చేసిన జీవోనంబర్ 55ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యవసాయక విద్వవిద్యాలయ భూమిని హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం విద్యారంగ పరిశోధనపై దాడి అన్నారు. ప్రభుత్వం కావాలనుకుంటే ఇతర కమర్షియల్ భూములను అభివృద్ధికి నోచుకోని ఏరియాలను హైకోర్టు నిర్మాణానికి ఇచ్చి అభివృద్ధి పర్చవచ్చన్నారు. గత కొన్నిరోజులుగా అగ్రికల్చర్ యూనివర్శిటీలో శాంతియుతంగా ధర్నాచేస్తున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిద్రమత్తు వదిలి అగ్రికల్చర్ యూనివర్శిటీ వంద ఎకరాల భూమిని కేటాయించడం మానుకోవాలని, అలాగే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్శిటీ భూములను పరిరక్షించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో యూనివర్శిటీ ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీ స్టాలిన్, కమిటీ సభ్యులు సాయిచరణ్, కార్తిక్, శృతి, రమ్య, మౌనిక, యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త–బాలసముద్రం:

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురష్కరించుకొని యువ ఓటర్స్ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లతో ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రసంగి ంచారు.ఇందులో భాగంగా హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ యూనివర్శిటీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య కాలేజ్ రిజిస్ట్రర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు గాదె రాంబాబు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సుంకరి శ్రీరాం రెడ్డి, 57వ డివిజన్ అధ్యక్షులు మధుచంద్ర యాదవ్, జిల్లా నాయకులు అరణ్య రెడ్డి, యువమోర్చ జిల్లా నాయకులు వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

**వరి, మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి**

**వ్యవసాయ శాస్త్రవేత్తలు నాగభూషణం, శ్రవణ్ కుమార్**

**డా. జి. పద్మజ, మండల వ్యవసాయాధికారి సంతోష్**

**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :**

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు డా. యు. నాగ భూషణం, ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి), డా. ఆర్. శ్రవణ్ కుమార్, శాస్త్రవేత్త (ఎంటమాలజి), డా. జి. పద్మజ శాస్త్రవేత్త (ప్లాంట్ పాథాలజి), ములుగు మండల వ్యవసాయాధికారి సంతోష్, విస్తరణాధికారి నూతన్ ములుగు మండలంలోని రామచంద్రాపూర్, మాడలక్ష్మారెడ్డి పల్లె, శివతండ, ములుగు గ్రామాలలో వరి, మొక్క జొన్న పంటల క్షేత్రాలను సందర్శించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వరిలో మొగి పురుగు వలన నష్టం కలిగించే 10 శాతం చనిపోయిన మొవ్వులు కనిపించినట్లయితే ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అంకురం ఏర్పడే దశలో క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. జింకు లోప నివారణకు లీటరు నీటికి 2 గ్రా. జింక్ సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. తెల్ల చౌడు నివారణకి పొలం ఆరకుండా నీరు పెడుతూ నీటిని బయటికి పంపించాలని సూచించారు. అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ 0.6 గ్రా. లేదా కాసుగమైసిన్ 2.5 మి.లీ లేదా ఐసోప్రోథియోలేన్ 1.5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని కోరారు. మొక్కజొన్న



లో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 0.4 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పెసర లో తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2. మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన అభ్యుదయ రైతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో చెరువు శిఖం భూములు

**-యదేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణలు**

**-పట్టించుకోని అధికార యంత్రాంగం**

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామాలలోని ఆకుల వారి ఘనపురంలోని రాళ్లకుంట, రసూల్ కుంట, గణేష్ కుంట, ఒం పెల్లి చెరువు, 209, 210 సర్వే నెంబర్లు గల చెరువు శిఖం భూములు కబ్జా కోరల్ల చేతుల్లో మగ్గిపోతున్నాయి. వందల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు శిఖం భూములు మాయమైపోతున్నాయి. ఇట్టి చెరువు శిఖం భూములలో బహుళ అంతస్తుల నిర్మాణాలు అధికారులకు ముడుపులు ముట్ట చెప్పి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. అమాయక గిరిజనుల పేరుతో చెరువు శిఖం భూములను ఆక్రమించుకొని కోట్ల విలువ చేసే భూములను కాజేస్తూ గిరిజన నేతలు వారి వ్యాపార లాభ ప్రేక్ష కోసం బహుళ అంతస్తు సముదాయాలు నిర్మిస్తూ ప్రశ్నించిన అమాయక గిరిజనులు భయభ్రాంతులకు గురిచేస్తూనరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తులో రానున్న రోజులలో ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో వందల ఎకరాల విస్తీర్ణంలో చెరువులు ఉండేవని, పిల్లలు పాఠ్య పుస్తకాలలో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడే విధంగా క్రమక్రమంగా చెరువు శిఖం భూములు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి చెరువు శిఖం భూములను కాపాడాలని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. చెరువు శిఖం భూములు కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని భూములను కాపాడాలని, లేనిపక్షంలో గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆదివాసీ ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. చెరువు శిఖం భూములలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న గిరిజనేతరులకు ఎల్‌టీఆర్ నోటీసులు ఐటీడీఏ జారీ చేసినప్పటికీ ఎల్‌టీఆర్ నోటీసులను బెకాతార్ చేస్తూ నిర్మాణాలను అధికారుల అండదండలతో కొనసాగిస్తూ నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు సైతం ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతర్లకు ముడుపులు




తీసుకొని ఇంటి నెంబర్లను కేటాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంటి నిర్మాణం చేపట్టకపోయినప్పటికీ ముడుపులు తీసుకొని ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. కోట్లకు పడగనెత్తిన గిరిజనేతరులు గిరిజనులను బినామీలుగా పెట్టుకొని చెరువు శిఖమును ఆక్రమించుకొని బహుళ అంతస్తు నిర్మాణాలు చేపడుతున్నట్లు బహిర్గతంగానే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇట్టి విషయమే ఆదివాసీ సంఘాల నాయకులు కోర్టులో కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తుంది.

## సన్ రైజర్స్ హైస్కూల్‌లో మాక్ ఎలక్షన్

**ఓటు ఎంతో విలువైనది**

**కరస్పాండెంట్ పెట్టెం రాజు**



**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :**

జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూలులో పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో గురువారం మాక్ ఎలక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఎన్నికల పోలింగ్ బూత్‌లను ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు అధిక మొత్తంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ఓటు హక్కు, ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సోషల్ టీచర్ అజ్మీర రతన్ సింగ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, పాలకుర్తి సూరయ్య, జర్నలిస్టులు జె. శ్రీనివాస్, సిహెచ్ రాజవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలి

**జిల్లా రవాణశాఖ అధికారి బి. శ్రీనివాస్**



**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా రవాణ శాఖ అధికారి తెలిపారు. రోడ్డు రవాణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ములుగులో ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లా రవాణ శాఖ అధికారి కార్యాలయంలో గురువారం రోడ్డు భద్రతా పోస్టర్ సహాయంతో కార్యాలయానికి వచ్చిన వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ ప్రమాదాలను నివారించేందుకు అన్ని రకాల వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. కారు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణ కార్యాలయం సిబ్బంది కాని స్టేబుల్ ప్రభాకర్, హోంగార్డు వీరస్వామి వాహనదారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఉపాధ్యాయుడి ఔదర్యానికి హాట్సాప్

**రూ.5 వేలతో విద్యార్థులకు టై, బెల్టులు**

**టీచర్ రఘుపతి సార్ పలువురికి ఆదర్శం**

**మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్**

**వెంకటాపూర్, జనవరి 25, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచంచెరువు పల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల రఘుపతి పాఠశాలలో చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు తన స్వంత డబ్బులు రూ. 5 వేలు వెచ్చించి విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు టై, ఐడి కార్డులు, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు రఘుపతి సార్ తన స్వంత ఖర్చులతో టై, బెల్టులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు రఘుపతి సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గతంలో తన స్వంత డబ్బులు రూ. 25 వేలు వెచ్చించి 30 బెంచీలు అందజేయడం, రూ. 4500 లు ఖర్చు చేసి ఐడి కార్డులు పంపిణీ చేశారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగా ఎంపిక చేయగా, అప్పటి జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య రఘుపతి కి అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ అర్కవత్ సునీత, ఉపాధ్యాయులు ముంద్రాతి ప్రసాద్, పసుల మౌనిక, గ్రామస్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడికి వీడ్కోలు

**నిబద్ధతకు నిలువుటద్ధం వీరెందర్ సార్**

**ప్రధానోపాధ్యాయుడిగా, కాంప్లెక్స్ హెడ్మాష్టర్‌గా**

**జీవశాస్త్ర ఉపాధ్యాయుడి గా విధుల నిర్వహణ**

**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాడిగా ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన సమీండ్ల వీరెందర్ బదిలీపై పాలంపేట స్కూల్‌కు వెళ్లగా, పాఠశాల స్టాఫ్ ఆయనకు బుధవారం శాలువా, మెమోంటో, పూలదండలతో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. జంగాలపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా 3 సంవత్సరాలు నిబద్ధతతో పనిచేసి, విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడ్డాడు. ఎస్. రవీందర్ మాట్లాడుతూ వీరెందర్ సార్ వృత్తినే దైవంగా భావించి, క్రమశిక్షణతో పనులు చేసేవారని, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన వీరెందర్ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో తనకు సిబ్బంది ఎంతో సహకరించారని, వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు బి. వీరభద్రయ్య, సుధాకర్, కృష్ణమూర్తి, హమీద్, ఎల్. అరుణ్ కుమార్, ఎల్. విజయ, మంజుల, సమ్మలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశీలన

మహముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త

రేపటి నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో తనిఖీ చేసి సంబంధించిన సలహాలు సూచలు చేయడం జరుగుతుందని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. ఈమేరకు మహముత్తారం మండలంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు ఫిజికల్‌గా వెళ్లి పరిశీలించి అందుకు సబంధించిన ప్రోఫార్మాలో పూర్తిచేసి జిపిఎస్ ఫోటోతో అప్లోడ్ చేయవలిసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.శ్రీనివాస్ రావు, వ్యవసాయాధికారి కే.సతీష్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సందీప్, పిఆర్ ఏఈ యం.రమేష్ బాబు, యంఇఓ దేవా నాయక్, ఏపియం కె.రామకృష్ణ, ఐసిడియస్ సూపర్‌వైజర్లు మమత, భాగ్యలక్ష్మీ, ఐకేపి సీసీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



# జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ, ప్రతిజ్ఞ

మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ విధిగా ఓటును నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో వినియోగించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఆర్డీఓ చెన్నయ్యలు కోరారు. గురువారం పట్టణంలో జాతీయ ఓటర్స్ దినోత్సవ సందర్భంగా కెఎన్ఎం డిగ్రీకళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కరపత్రాలను పంచుతూ ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మేము ఓటును పొందుతాం, ఖచ్చితంగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఓటుపై అవగాహన కోసం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజల చేతిలో పాశుపతాస్త్రం ఓటు అని, దానిని సక్రమంగా వినియోగించుకుంటే మంచి నాయకుడిని ఎన్నుకొని, ప్రజాప్రభుత్వంతో సమాజానికి పూలబాట వేయాలని అన్నారు. ఆర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను కెఎన్ఎం ప్రిన్సిపల్ బిక్షమయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి, తహశీల్దార్ హరిబాబు, డిఎల్‌పిఓ ప్రతాప్‌నాయక్, ఎంఇఓ బాలాజీనాయక్, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ ఇ.రామిరెడ్డి, టి.వెంకటరమణ, రాచమల్ల శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, ఎస్.సునంద, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.




# పెంపుడు జంతువులను సంరక్షించుకుందాం, ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త

రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్ని సమకూర్చే పెంపుడు జంతువులు సంరక్షించుకుందామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో నిర్వహించిన ఉచిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులు, వీధికుక్కలను రోగాల బారినపడకుండా ముందస్తుగా యాంటీరేబిస్ టీకాలు వేయించుకోవాలన్నారు. ఆకస్మికంగా కుక్కలు మనపై దాడి చేసినప్పుడు రేబిస్ వైరస్ ప్రబలకుండా ఈ వ్యాధి నిరోదక టీకాల వినియోగం దోహదపడుతుందన్నారు. ఈనెలాఖరువరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పశుసంర్థకశాఖ విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఉచిత రేబిస్ వ్యాధి నిరోదక టీకాలు 78 కుక్కలకు చేసినట్లు మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి తిప్పన విజయసింహారెడ్డి, పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకులు జూలకంటి వెంకటరెడ్డి, డాక్టర్ అనుదీప్, డాక్టర్ సందీప్‌కుమార్, సిబ్బంది వివిఓ శ్రీనివాసులు, జెవిఓ వెంకటేశ్వర్లు, జానీపాషా, విఎ శ్రీకాంత్, నాగరాజు, సుభానా, నారాయణ, శ్యామ్, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

పెన్‌పహాడ్,25జనవరి,ప్రభాతవార్త:

జరుగనున్న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మండడి మహేందర్‌రెడ్డి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 1, 2020 కంటే ముందు గ్రాడ్యుయేషన్ చేసిన అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్లు , ఆధార్ కార్డు, ఓటర్ కార్డు జిరాక్సులు, ఫోన్ నెంబర్‌తో దరఖాస్తుకు జత చేసి ఫిబ్రవరి 6వ తేదీ లోగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని, లేని ఎడల ఆన్ లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ యువకుడు మృతి

మిర్యాలగూడ క్రైం, జనవరి 25 ప్రభాతవార్త

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున మిర్యాలగూడ మండలం అలగడప టోల్గేట్ వద్ద కోదాడ-జడ్చర్ల రహదారిపై చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నన్నేపంగు మహేష్(22) తండ్రి చనిపోవడంతో గత 20 ఏళ్లుగా మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్‌లో తల్లితో కలిసి ఉంటున్నాడు. కూలి పనులు చేసుకునే మహేష్ బుధవారం రాత్రి తండ్రి గ్రామమైన నేరేడుచర్ల మండలం నర్సయ్యగూడెంకు వెళ్తుండగా అలగడప టోల్గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వెళ్తున్న ప్రయాణికు ఖన చనిపోయాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# రాజ్‌భవన్‌లో విందుకు ఆహ్వానం అందుకున్న సర్పంచ్, ఎంపిడివో

పర్వతగిరి, జనవరి 25, ప్రభాతవార్త

తమిళసై సౌందర రాజన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగారాజ్‌భవన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఆహ్వానం అందుకున్న మంగ్యతండా గ్రామ సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, మంగ్యతండా గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలంతా సమిష్టి కృషితో, వర్షపు నీటిని ఒడిసి పట్టి అమృత్ సరోవర్ అనే నీటి కుంటను నిర్మించుకున్నారు. ఈ అమృత సరోవర్ ద్వారా భూగర్భ జల నిల్వలు పెరిగి వ్యవసాయంతో పాటు పశువులు, జంతువులకు నీటి కొరత తీరింది. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆగస్టులో ప్రసారమన మన్‌కి బాత్ కార్యక్రమంలో మంగ్యతండాలోని అమృత్ సరోవర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అమృత్‌సరోవర్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్‌కు, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్‌కు గవర్నర్ తేనేటి విందుకు ఆహ్వానం వచ్చింది. తేనీటి విందుకు ఆహ్వానం రావడం సంతోషకరమని, అమృత్‌సరోవర్ నీటి కుంట నిర్మాణానికి కారణమైన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు సర్పంచ్, ఎంపిడివో అభినందనలు తెలిపారు.

# గణపురంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ




గణపురం, జనవరి 25, ప్రభాతవార్త

గణపురం మండలకేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీని తాసీల్దార్ మురళీధర్ రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గణపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో గణపురం ఎస్ఐ మచ్చ సాంభమూర్తి, గిర్దావర్ దేవేందర్, రహమత్ పాషా. ఉపాధ్యాయులు దేసు సతీష్, దూలం కుమారస్వామి, నరసింహామూర్తి, రెవెన్యూ సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు ఇంచార్జీ డీఈఓగా అబ్దుల్ హై

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :

ములుగు జిల్లా ఇంచార్జీ విద్యాశాఖ అధికారిగా హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై నియామకమయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ లింగయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాశాఖ అధికారి జి. పాణిని సెలవుపై వెళ్లగా ఆయన స్థానంలో అబ్దుల్ హై ఎఫ్ఏసీ బాధ్యతలు స్వీకరించారు.

# ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన ర్యాలీ

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల భూధాన్‌పోచంపల్లిలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఆవరణలో ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ కోట విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ .. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. తదనంతరం ఓటరు అవగాహనపై ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, వి.జ్యోతి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు

**- ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*జనగామ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్య క్రమానికి అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేడు (శుక్రవారం) గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకో వాలన్నారు. 2011సంవత్సరం, జనవరి 25వ తేదీన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన సందర్భంగా ప్రతీ సంవత్సరం ఈరోజున జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపు కుంటు న్నామన్నారు. భారతదేశంలో విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ప్రపంచం లోని అన్ని దేశాలకు భారతదేశం ఆదర్శ మన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు



ఎన్నికలు ఏవిధంగా నిర్వహించాలో భారత ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశం చేస్తుండడం గొప్ప విషయమన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో 85శాతం ఓటు నమోదైందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్ మాట్లా డుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశంలో 140కోట్ల మంది జనాభా ఉంటే అందులో 96కోట్ల మంది ఓటర్లు ఉన్నార న్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటును అమ్ము కోకుండా మంచి నాయకత్వాన్ని ఎన్నుకో వాల న్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఓటుహక్కుపై ప్రదర్శించిన నాటికలు ఎంతగానో స్ఫూర్తినివ్వగా, దేశభక్తి గీతాలపై వివిధ పాఠశాలల విద్యార్థులు వేసిన డ్యాన్స్‌లు అందరిని అలరించాయి. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నృత్యప్రదర్శన, నాటికలు, పాటలు పాడిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అంద చేశారు. అంతకుముందుగా అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లు అంబేద్కర్ చౌరస్తా నుంచి జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మానవహారం నిర్వహించి కలెక్టరేట్ మీదుగా ఎస్ఎంఆర్ గార్డెన్ వరకు ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, జడ్పీ



సీఈవో అనిల్‌కుమార్, ఆర్డీవో మురళీకృష్ణ, డీఈవో కె.రాము, డీఐఈవో శ్రీనివాస్, ఏవో రవీందర్, డీడబ్ల్యూఓ జె.జయంతి, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2024 సందర్భంగా వరంగల్ రీజియన్ డిపో మేనేజర్లతో కే.రఘునాథరావు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(కరీంనగర్ జోన్) జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి వరంగల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ రాబోవు మేడారం జాతర 2024 నందు బస్సుల ఆపరేషన్ నిర్వాహణ, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి సూచనలు చేశారు.



బస్సులు, సిబ్బంది నిర్వాహణ సమర్థవంతంగా ప్రణాళిక ప్రచారం చేయాలని, మేడారం జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ జె.శ్రీలత, పి.అర్పిత, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బానుకిరణ్, డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు, డిప్యూటి రీజినల్ మేనేజర్ ఆర్. లావణ్య, ఎకౌంట్ ఆఫీసర్, అన్ని డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ మెకానికల్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం

**-బీఆర్ఎస్ పార్టీ నాయకుని హవా**

**-మాజీ ఎమ్మెల్యే అండదండలే కారణమా?**

**-అధికారుల చూపు అటువైపు ఎందుకు పడదు?**

*హసన్‌పర్తి, ప్రభాతవార్త:*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఎర్రగట్టు గుట్ట సమీపంలో ఓ భవంతి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందని కాలనీ వాసులు పలుమార్లు విన్నవించుకున్న అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు వ్యవహరించడంతో ఆ భవన నిర్మాన యజమాని యదేచ్ఛగా తన ఇష్టానుసారం పనులు చేసినట్లు తెలుస్తుంది. గత బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించడంతో అప్పటి వర్ధన్నపేట ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉన్నట్లు వినవస్తుంది. సదరు యజమానికి సుమారు 340 గజాల ప్లాటు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అట్టి స్థలంలో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించి అనుమతులకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. సోదర యజమాని మాజీ ఎమ్మెల్యేలతో అధికారులను కట్టుదిట్టం చేసి భవనాన్ని నిర్మించినట్లు కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారుల సైతం అట్టి యజమానిని ఏమి చేయలేక చూసి చూడ నట్లుగా వ్యవహరించడంతో యజమాని పని సులువు తరమైందని తెలుస్తుంది. మున్సిపల్ నిబంధనల ప్రకారం 600 గజాల పైన స్థలం ఉంటేనే ఐదు అంతస్తులకు అనుమతులు లభిస్తాయి. కానీ సదరు లీడర్‌కు 340 గజాలకే ఐదంతస్తుల అనుమతులు ఎలా ఇచ్చారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం హాయంలో జరిగిన తప్పిదాలను నేడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చక్కదిద్దే చర్యలు చేపట్టడంతో వరంగల్ చౌరస్తాలోని ఓ బట్టల షాపు భవనం కూలిన విషయం తెలిసిందే. అదే క్రమంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఈ భవనాన్ని సైతం తొలగించి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షమేనని నిరూపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. సదర యజమాని గతంలో కాలనీ వాసులను అనేక రకాలుగా భయబ్రాంతులకు గురిచేసి, అడిగిన వారిని మాజీ ఎమ్మెల్యేతో కట్టడి చేసి భవనాన్ని పూర్తి చేయడం జరి గిందని వారు తెలిపారు. హనుమకొండ కరీంనగర్ జాతీయ రహదారి నుండి ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ అక్రమ కట్టడం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులకు మాత్రం కనిపించకపోవడం విడ్డూరాన్ని కలిగిస్తుంది. ఇప్పటికైనా అట్టి భవన అను మతులను పరిశీలించి, అక్రమంగా నిర్మించిన వాటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని కాలనీవాసులు హెచ్చరించారు.



# ట్రా ఫికర్

**-ఇరుకైనా రోడ్లు, ఇబ్బందుల్లో ప్రజలు**

**-వాహనచోదకులకు తప్పని తిప్పలు**

**-సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి**

*ప్రభాతవార్త-పరకాల:*



పట్టణంలోని ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండడంతో వాహనదారులతో పాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.పరకాల-హన్మకొండ ప్రధాన రహదారి అయిన బస్టాండ్ సెంటర్, పాత ఏటీఎం ప్రాంతం ఓ వైపు ఇరుకుగా ఉండడంతో పాటు దానికి తోడు ఐదే ప్రాంతంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో వాహనచోదకులు,పట్టణ ప్రజల బాధలు వర్ణనాతీతం.ఇక్కడి ప్రధాన రోడ్లు ప్రమాదాలకు నెలువుగా మారుతున్నాయి.హుజురాబాద్ నుంచి వాహనాలు కూడా ఈ మార్గం నుంచే వెళ్లనుండడంతో ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువగా పెరుగుతోంది.నలువైపుల నుండి ఒక్కసారిగా వాహనాల రాకపోకలు సాగుతుండడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు.

**సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి....**

ప్రధానంగా స్థానిక బస్టాండ్ చౌరస్తా,పాత ఏటీఎం సెంటర్‌లో సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.ప్రమాదాల సంఖ్య సైతం పెరుగుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ప్రజలు అత్యధికంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి ఈ ఇరుకు రోడ్ల తిప్పలనుంచి తమను కాపాడి ఉపశమనం కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు

*పరకాల, జనవరి 25, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల కార్యకర్తల సమావేశానికి పరకాల నియోజకవర్గ పరిధిలోని బూత్ కమిటీల కార్యకర్తలు బయలుదేరారు.శుక్రవారం మధ్యాహ్నం జరిగే ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గేయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి పాల్గొననున్నారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యడ శ్రీను, డిసిసి హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి భిక్షపతి, రాయపర్తి ఎంపిటిసీ పర్నేం మల్లారెడ్డి, లక్ష్మీపురం ఎంపిటిసి పల్లెబోయిన శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, గాదె శంకయ్య, ఇనగాల రమేష్, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, నాగారం గ్రామ ఉపసర్పంచ్ కోసరి రాజు, లక్ష్మీపురం గ్రామ ఉపసర్పంచ్ ఆముదాలపల్లి క్రాంతి, ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు తరలి వెళ్లారు.

## మానుకోటలో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త*



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్ ఆదేశానుసారం జిల్లా ఆర్.ఐ అడ్మిన్ అనిల్‌కుమార్ సూచనల మేరకు మున్సిపాల్టి పరిధిలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, నెహ్రూ సెటర్, ఎఫ్ఆర్‌వో సెంటర్ తదితర రద్దీ ప్రదేశాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బాంబ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. ప్రజలు అనుమానాస్పదంగా వస్తువులు గాని, వ్యక్తులు గాని కనిపిస్తే బాంబ్‌స్క్వాడ్ బృందానికి సమాచారం అందించాలన్నారు. ఈ తనిఖీల్లో పిసి రామయ్య, నాగేష్, యాకయ్య, డాగ్ హండ్లర్ మురళి పాల్గొన్నారు.

# ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ ఆధారపడి ఉంటుంది

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ప్రజాస్వామ్య మనుగడ ఓటుతోనే ఆధారపడి ఉంటుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన కమీషనర్ రాజీవ్‌కుమార్ ఓటు, ఓటు ప్రాముఖ్యతను తెలిపే వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ప్రతి ఎన్నికల్లో తాము తప్పకుండా ఓటు వేస్తామని విద్యార్థులు, అధికా రులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటు అనేది ఎంతో ప్రాముఖ్య మైనదని, హక్కు అయిన ఓటును కలిగి ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాల న్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఓటు లేనివారు 18 ఏళ్ల నిండిన విద్యార్థులు సహ ప్రతి ఒక్కరు ఓటు నమోదు కోసం




దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదుకు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాభోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగా లన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పనిచేశారని రానున్న ఎన్నికల్లో కూడా అదేవిధంగా సమన్వయంతో విజయవంతానికి కృషి చేయాలన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పనిచేశారని, రాఉన్న ఎన్నికల్లో కూడా అదేవిధంగా సమన్వయంతో విజయవంతానికి కృషి చేయాలన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, డీఆర్‌వో వై.వి.గణేష్, ఆర్డీవో రమేష్, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీఈవో అబ్దుల్‌హై, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి శ్రీనివాసరావు, అమ రేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్యాంసుందర్, రంజిత్, లక్ష్మణ్, నేహాల్, ప్రవీణ్, మణి, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ, హనుమాన్ ఆలయాల్లో అభివృద్ధి పనుల పరిశీలన

**నాణ్యత మేరకు బిల్లుల చెల్లింపులు**

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

పోచమ్మ మైదాన్, జనవరి 25, ప్రభాతవార్త గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 22, 23 డివిజన్లలోని కొత్తవాడలో గల రజక కమ్యూనిటీ హాల్, ఆదర్శ అంధుల పాఠశాల, పోచమ్మ మైదాన్ ఎస్సి కాలనీలో గల హనుమాన్ ఆలయంలో గోపురానికి పెయింటింగ్, మెట్లకు గ్రానైట్ ఏర్పాటు, ఫ్లోరింగ్ టైల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. పోచమ్మ ఆలయంలో గోపురానికి



పెయింటింగ్, కాంపౌండ్ వాల్ పెయింటింగ్‌లను కమిషనర్ పరిశీలించారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల్లో నాణ్యత మేరకు బిల్లులు చెల్లింపులు జరుపుతామని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బస్వ రాజు కుమార స్వామి, ఎఈ సతీష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ విక్రమ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి డ్రైవర్లకు పురస్కారాలు అందజేసిన రీజినల్ మేనేజర్ శ్రీలత

ప్రభాతవార్త- బాలసముద్రం: డ్రైవర్స్‌డే సందర్భంగా హన్మకొండ బస్టాండ్‌లో ఆర్టీసి డ్రైవర్లందరికి రీజినల్ మేనేజర్ జె శ్రీలత బహుమతులు అందజేశారు. ఆర్టీసి పురోగతికి ప్రగతి చక్రాల రథసారులు అయిన డ్రైవర్లకు పురస్కార అవార్డులు స్వీట్లు అంద జేయ వలసిందిగా ఎండి విసి సజ్జనార్ ఆదేశానుసారం వారికి రీజినల్ మేనేజర్ జె.శ్రీలత, డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీ.భానుకిరణ్(ఓ) డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు(ఎం), వరంగల్ వన్ డిపో మేనేజర్ మోహన్‌రావు, వరంగల్ టూ డిపో మేనేజర్ జీ.సురేష్, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, వన్‌డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, టు డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, హన్మకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, టూ డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, హన్మకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ నజీయా బేగం, సూపర్వైజర్లు, కార్మికులు తది తరులు పాల్గొన్న కార్యక్రమంలో ఆర్టీసి డ్రైవర్లకు రీజినల్ మేనేజర్ స్వీట్లు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లా డుతూ రాభోయే మేడారం జాతరకి డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడిపి ప్రయా




ణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చుటకు కృషి చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని కొనియాడుతూ డ్రైవర్లకు శుభా కాంక్షలు తెలియజేశారు.

# హైవే రోడ్డు పనులు గోల్‌మాల్ ..?

**-రోడ్డు విస్తరణ కందకాల్లో అధ్వానపు మట్టి పోసిన వైనం**

**-నత్తనడక చేస్తున్న బీటీ రోడ్డు పనులు**

**-నాణ్యత లేని పనులతో కొల్లగొట్టిన నిధులు**

మేడారం, ప్రభాతవార్త : ప్రయాణికులు రవాణా కల్పించుటకు, ప్రమాదాలు జరగకుండా నివారించుటకు హైవే రోడ్డు విస్తరణ చేస్తున్న క్రమంలో పనులు గోల్‌మాల్ చేశారని ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు విస్తరణ క్రమంలో ఇరువైపులా కందకాలు తీసి మట్టి పోశారని, రాళ్ళు రప్పలు, కట్టెపుల్లలు, చెట్ల మొదళ్ళు, వేర్లు, పూడుకుని ఉన్న మట్టిని కందకాల్లో పోసి పూడ్చుతున్నారని రోడ్డుపై పోసిన మట్టి కుప్పలను చూస్తే తెలుస్తుందని అంటున్నారు. ఇప్పటికి ఎప్పుడో పనులు కావాల్సి ఉండగా .. జాతరకు నెల ముందుగానే పనులు చేయాల్సిన బాధ్యతలు ఉన్నాయి. కానీ సంబంధిత శాఖల అధికారులు పనుల వైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదనుగా చేస్తున్న రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ స్థానికంగా పనుల వద్ద ఉండకుండా గుమ్మస్తాలతోనే పనులు నడిపిస్తున్నాడు. పనులు ఇష్టారాజ్యంగా చేస్తూ నత్తనడకన సాగుతున్నాయని, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మేడారం మహాజాతర ఇంకా 20 రోజులే ఉంది. జాతర ముందులోనే రోడ్డు పూర్తి కావాల్సి ఉంది. కలెక్టర్ పలు దఫాలుగా హెచ్చరించారు. ఆ హెచ్చరికలను కాంట్రాక్టర్ బేఖాతర్ చేస్తూ రోడ్డు పనులను నత్తనడకన చేస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు కోసం కందకాలు తవ్వగా బయటకు తీసిన మట్టినే మళ్ళీ రోడ్డు విస్తరణ కోసం సైడ్ బర్మ్ పనుల్లో పోసి బూడు పుతు న్నారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో పటిష్టమైన చిప్స్‌ను పోయాల్సి ఉంది. కంకరకుప్పల్లో మట్టితో కూడిన చిప్స్‌ను పోసి చేతులు దులపు కున్నారు. కోట్లాది రూపాయల నిధులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా ఇష్టారాజ్యంగా చేస్తున్న పనులతో నిధులు కొల్లగొడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. నెల రోజులుగా రోడ్డు పనులు చేస్తున్నా పనులు ఏ విధంగా ఉన్నాయని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా చూడకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు పనుల వద్ద ఉండడం లేదంటున్నారు.





# వరంగల్ వార్త

## జాబ్‌మేళా

మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త యాక్సిస్‌బ్యాంకు నందు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు మహబూబాబాద్ జిల్లాలో అర్హత కలిగిన నిరుద్యోగ స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించుటకు ఈ నెల 27న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్.డి.ఎస్.వి రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ చదివి 20నుండి 28 సంవత్సరాలు ఉన్న వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.2.24లక్షలు, ఇన్సెంటివ్ వేతనం ఉంటుందన్నారు. తెలంగాణ లో ఎక్కడైనా పనిచేయుటకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు 27న కలెక్టరేట్‌లోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఉదయం 10నుండి మధ్యా హ్నం 2గంటల వరకు జరిగే జాబ్‌మేళాకు విద్యార్హతల సర్టిఫికేట్‌లు, రెజ్యూమ్‌తో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు రమాదేవి సెల్:9701011801 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ: రాష్ట్రంలో మరో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం జరిగింది. గవర్నర్ కోట ఎమ్మెల్సీను గవర్నర్ తమిళిసై సుందర రాజన్ నియ మించారు. గవర్నర్ కోటా ఎమ్మె ల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్‌లు నియ మక మయ్యారు. గతంలో గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా బిఆర్ఎస్‌కు యొదిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను పంపింది. అయితే గవర్నర్ బిఆర్ఎస్ పంపిన ఫైళ్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆ ఇద్దరి అభ్యర్థిత్వాలను రిజెక్ట్ చేశారు. అయితే గవర్నర్ తమిళిసై తమ అభ్యర్థిత్వాలను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజ్, కుర్రా హై కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై హైకోర్టులో విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. వాదోపవాదాలను నమోదు చేసుకున్న ధర్మాసనం... తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదని... భర్తీ ప్రక్రియను నిలిపివేయాలని చెప్పలేదని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పంపిన ఇద్దరి పేర్లను గవర్నర్ ఒకే చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన రెండు నెలల్లోనే నలుగురు ఎమ్మెల్సీలను నియమించుకున్నారు.

## రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజ లందరికీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎందరో పోరాటాల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని, భారత రాజ్యాంగం ప్రకారం చట్టాలు అమలైన పర్వదినమని ఈ సంవ త్సరం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీ యులందరికి తన తరుపున హృదయ పూర్వక శుభా కాంక్షలు అని పేర్కొన్నారు. త్యాగధనులు అందించిన ఈ గణతంత్ర రాజ్యాంగంలో దేశ సమగ్రతను కాపాడుకోవడం మనమందరి బాధ్యత అని అన్నారు. జనవరి 26న మన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు కారణమైన యోధులను స్మరించుకోవాలని ఆయన అన్నారు.

## ఎక్సైజ్ సీఐ రమేష్ చంద్రపై చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త-బాలసముద్రం: తేజావత్ బుజ్జి అనే మహిళను వరంగల్ ఎక్సైజ్ సీఐ రమేష్ చంద్ర అన్యాయంగా కొట్టాడని,లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చింతల్ బ్రిడ్జి ఫ్లైఓవర్ వద్ద ధర్నా చేశారు.ఎక్సైజ్ సీఐ రమేష్ చంద్రపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేశారు.

జనగామ వార్త



# రద్దుచేసిన గీత సొసైటీలను పునరుద్ధరించాలి

పాలకుర్తి, జనవరి 25 ప్రభాతవార్త :

గత పాలకులు రద్దుచేసిన గీతకార్మికుల సొసైటీలను పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి ని హైదరాబాద్‌లో గౌడ జనహక్కులపోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్యగౌడ్ కలిసి వినతిపత్రం అందచేశారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాల్లోని బెల్టుషాపులను రద్దు చేయాలని కోరారు. ఈసందర్భంగా యాకయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టుషాపులను నివారించేందుకు చర్యలు చేపట్టినప్పటికీ



గ్రామాల్లో బెల్టుషాపులు విచ్చలవిడిగా పనిచేస్తున్నాయని తెలిపారు. దీంతో గీత కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందచేసి ప్రాణాలను కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు గీతకార్మికులకు అందడం లేదన్నారు. ప్రకృతి పానీయం కల్లును ప్రభుత్వం ప్రోత్సహించాలని ప్రతీ సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయించి చెట్ల పెంపకానికి శ్రీకారం చుట్టాలని కోరారు. 560జీవోను అమలు చేయాలని, టీడీపీ హయాంలో ప్రభుత్వం ఇచ్చిన 439సొసైటీల భూములకు రక్షణ కల్పించే విధంగా ఫినిషింగ్ చేయాలని కోరారు. తాటి, ఈత, జినుగు, ఖర్జూర చెట్లను నాటి సంరక్షించే బాధ్యత చేపట్టాలన్నారు.

## బూత్‌లెవల్ ఏజెంట్స్ సమావేశానికి తరలిన కాంగ్రెస్‌నాయకులు

జనగామ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని ఎల్‌బీస్టేడియంలో గురువారం జరిగే మండల అధ్యక్షులకు, బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన సమావేశానికి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్చే ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సర్వాల నర్సింగరావు, జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, వగల బోయిన యాదగిరి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్యగౌడ్, ఎంపీటీసీ బాలరాజ్‌గౌడ్, చిలువేరు సంపత్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, యూత్‌కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల కోఆర్డినేటర్ బనుక ప్రభాకర్ తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యానికి ఊపిరి

రఘునాథపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :

ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ఊపరిలాంటిదని తహసీల్దార్ పురం యుగంధర్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల అధికారులతో కలిసి తహసీల్దార్ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటువేస్తామని ప్రతిజ్ఞచేయించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18సంవత్సరాలుగా నిండిన ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, ఎంపీడీవో మహ్మద్ హాషీం, ఎస్ఐ చాగర్ల రఘుపతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాం, సర్వేయర్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ జిల్లా నాయకులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మాపూరంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా ఈ మ్యాచ్‌కు నూకల బాల్‌రెడ్డి, నూకల మహేష్‌రెడ్డి ఇద్దరు బహుమతులను అందచేశారు. ఈపోటీలో జనగామ టీం మొదటి బహుమతి గెల్చుకోగా, రెండవ బహుమతిని లక్ష్మాపురం గెల్చుకుంది. ఈ కార్యక్రమంలో ఇమ్మడి లోకేష్, రాజిరెడినడ, నవీన్, వివేక్ పాల్గొన్నారు.



## బూత్‌లెవల్ శిక్షణ శిబిరానికి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరుగుతున్నటువంటి బూత్‌లెవల్ ఏజెంట్ శిక్షణ శిబిరానికి కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం నుంచి గురువారం అధికసంఖ్యలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు నల్లగోని బాలకిషన్, వంచ వెంకట్‌రెడ్డి, నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, త్వరలోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాస్కరచారి, ఆముదాల మల్లారెడ్డి, జ్యోతిభాస్కర్, పిన్నింటి నారాయణరెడ్డి, మినలాపురం సిద్దులు, కంటెం కరుణాకర్, మైపాల్‌రెడ్డి, పంబాల రాజేష్‌కన్నా, క్రాంతికుమార్, వల్లాల సత్యనారాయణ, అయిలుమల్లయ్య, పార్టీనాయకులు తరలివెళ్లారు.

## బూత్‌లెవల్ ఏజెంట్ సమావేశానికి తరలిన కాంగ్రెస్‌నాయకులు

పాలకుర్తి, జనవరి 25 ప్రభాతవార్త :




పాలకుర్తి మండలకేంద్రంలో కేంద్ర ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కాంగ్రెస్‌పార్టీ బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి అధ్యక్షతన పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామాల బూత్ లెవల్ ఏజెంట్లు తరలివెళ్లారు.

## ఘనంగా ఓటరు దినోత్సవం

కురవి,జనవరి25,ప్రభాతవార్త

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని చింతపల్లిలో పోలింగ్‌స్టేషన్ 88-89పరిధిలో సీనియర్ ఓటరు గడ్డం రాములు తోపాటు దివ్యాంగ, నూతన ఓటర్లను సన్మానించారు. సర్పంచ్ రంగన్నగౌడ్, కార్యదర్శి రమ్మశ్రీ, బిఎల్‌వోలు తార, భద్రమ్మ, హైస్కూల్ హెచ్.ఎం శంకర్‌నాయక్, వెంకన్ననాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

గార్ల, జనవరి25 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి రాంపురం గ్రామానికి చెందిన సిరిమర్తి శ్రీను, సిరిమర్తిశ్రీను,లకు చెందిన రెండు గడ్డివాములు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు ఎగిసిపడుతుండగా చట్టుప్రకక్కన వారు చూసి కేకలు వేయగా సమీప ప్రజలు నీళ్ళు పోస్తుండగా గ్రామపంచాయితీ ట్యాంకర్ ద్వారా మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా మంటలు ఎగిసిపడుతుండగా డోర్నకల్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా ఫైర్ఇంజన్ వచ్చిమంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెనుప్రమాదం తప్పడంతో చట్టు ప్రక్కల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. పాడిపశువుల కోసం 1లక్ష రూపాయలు పెట్టి గడ్డిని కొనుగోలు చేశామని అదికాస్త అగ్నికి ఆహుతై బూడిదైందని, పశువులకు గడ్డిలేక అలమంటిచి పోతాయని బాధితులు కన్నీరు మున్నీరవుతు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది

గార్ల, జనవరి25 ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని అర్హులైన యువతి యువకులు టుహక్కును కలిగి ఉండాలని తహశీల్దార్ స్వాతిబిందు, ఎంపిడిఓ రవీందర్, ఎస్సై ఎన్. జీనత్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు అన్నారు. జాతీయ ఓటరు ధినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి అడపాల ప్రసాదరావు ఆద్వర్యంలో, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి స్థానిక నెహ్రూసెంటర్‌లో ఓటుపై అవగాహన కల్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు న్యాయకార్య నిర్వహక వ్యవస్థల కంటే శక్తివంతమైందని, విలువలతో కూడిన నాయకులను ఓట్టుద్వారా ఎన్నుకొని దేశానికి అందిస్తామన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటుహక్కును పొందవచ్చుని, ప్రతియువత ఓటుహక్కును కలిగిఉండాలని తద్వారా నిజమైన నాయకుడి ఎన్నుకొని దేశాభివృద్ధిలో బాఘస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, మండల అధికారులు, అద్యాపకులు, యువత, తో కలిసి జాతీయసమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, అద్యాపకులు వేముల రవీందర్, సత్యనారాయణ, తోట నాగేశ్వరావు, జి.రాంబాబు, సుజాత, స్రవంతి, శ్రీనివాస్, ఆనంద్‌కుమార్, రఘుబాబు, సంధ్య, ఆయా పాఠశాలల ఉపాద్యాయులు చింతనిప్పు రమేష్, అంగన్‌వాడిలు, పంచాయితీ సిబ్బంది విద్యార్థులు, తదితరులున్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు అవగాహన మరియు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఐక్యూఏసీ మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని దానిని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవా ల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ శ్రీనాథ్, త్యాగయ్య, కుమారస్వామి, విష్ణు, ప్రసూన, శైలజ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**దుగ్గొండిలో..**

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డి అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం ఓటర్లను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో ఓటు హక్కు చాలా విలువైనదన్నారు. అనంతరం మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాంబాబు, మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి, రాజ్‌కుమార్, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, మురళి, రంజిత్, సరళ, సంధ్య, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## 2020లో నవంబర్‌లోపు డిగ్రీ పాసైన ప్రతీ ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త



రానున్న పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో నూతన ఓటరు నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, అర్హులైన ప్రతి ఓటరిని ఓటు నమోదు చేసుకోవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. 2020 నవంబర్‌లోపు డిగ్రీ పాసైన ప్రతీ ఒక్కరు ఓటును తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని చైతన్యపరిచారు. గతంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు మరల కొత్తగా నమోదు చేయించుకోవాలని ఓటు నమోదుకు ఫిబ్రవరి 6 చివరి తేదీగా ప్రకటించడం జరిగి ందని మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షణలో ఓటరు నమోదు కార్యక్రమం ప్రతీ గ్రామంలో విస్తృతంగా చేపట్టాలి. మండలాల వారిగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమ ఇంచార్జిల వివరాలు నల్లబెల్లి మండలం నోటంకి సూరయ్య, బొట్ల పవన్, దుగ్గొండి మండలం శానబోయిన రాజ్‌కుమార్, యాదగిరి సుధాకర్, నెక్కొండ కొమ్ము రమేష్‌యాదవ్, జాటోతు రమేష్, నర్సంపేట రూరల్ మోటూరు రవి, పిన్నింటి దేవేందర్‌రెడ్డి, ఖానాపూర్ ఎస్‌కే.మస్తాన్, వేల్పుల లింగయ్య, నర్సంపేట మున్సిపాలిటీ గోనె యువరాజు, దుష్యంతరెడ్డి, చెన్నారావుపేట బాల్నె వెంకన్న, కంది కృష్ణచైతన్యలు ఓటు నమోదు కార్యక్రమంలో ఇంచార్జిలుగా సహకరించనున్నట్లు వారు తెలిపారు.

## దుకాణాల వేలంపాట నిర్వహణ పాల్గొన్న దేవాదాయ శాఖ జిల్లా పర్యవేక్షకురాలు




నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరలో గురువారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం కోసం దేవాదాయ శాఖ ద్వారా జాతర చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన వేలంపాట నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్‌జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మద్దిమేడారం జాతర పర్యవేక్షకురాలు నందనం కవిత మాట్లాడుతూ జాతర వేలంపాట నిర్వహించారు. గత జాతరలో కొబ్బరికాయల దుకాణం కోసం రూ.52వేలు ఉండగా, ఈ జాతరలో రూ.65వేలు పలికిందని. కూల్ డ్రింక్స్ గత జాతరలో రూ.25వేలు ఉండగా ఈ జాతరలో రూ. 40వేలు పలికిందని, కొబ్బరి చిప్పల పోగు కోసం గత జాతరలో రూ.4000 పలగా ఈ జాతరలో రూ.5800 పలికినట్లు వీటితో పాటు కోళ్ల విక్రయ దుకాణానికి గత జాతరలో రూ.16500 పలకగా ఈ జాతరలో రూ.35వేలు వేలంపాటలో పలికినట్లు ఆమె తెలిపారు. మిగతా పట్నాలు. మరమరాలు. లడ్డు, పులిహోర, పుట్టువెంట్రుకల సేకరణ, దేతల ఫోటోల విక్రయాల దుకాణాలకు సంబంధించిన వేలం పాట ఏర్పాట్లు చేసేందుకు రోజు రెండు రోజుల్లో తేదిని నిర్ణయిస్తామని ఆమె పేర్కొన్నారు. జాతర విజయవంతం కావడానికి భక్తులతో పాటు సమీప గ్రామాల ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ గోనె శ్రీదేవి, గుంజేడు జాతర బాధ్యులు, మద్ది మేడారం జాతర ఇంచార్జి అధికారి బిక్షమయ్యచారి, జాతర కమిటీ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఓటర్లకు ఘన సన్మానం

నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఇద్దరు సీనియర్ ఓటర్లకు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తమ కనీస హక్కుగా వజ్రాయుధంగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఫోటో హక్కును వజ్రాయుధంగా ఉపయోగించుకుని మీరు వేసే ఓటు ద్వారా విద్యావంతులను మేధావులను అభివృద్ధి పనులు చేయగలిగిన సమర్థులను ఎన్నుకొని శాసనాలను నిర్మించి అమలుపరుచుటకు దోహదపడుతుందని ఆయన సూచించారు.ఈ ఓటు హక్కు వినియోగం ద్వారా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన కోరుకున్న పాలనకు నిజం చేసిన వాళ్లమవుతామని ఆయన తెలిపారు.ప్రతి వ్యక్తి బాధ్యతగా ఓటు వినియోగించుకోవాలని ఆయన కోరారు.జాతీయ ఓటరు దినోత్సవం జనవరి 25న పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన ఎక్కువసార్లు ఓటు హక్కును వినియోగించుకున్న 99 సంవత్సరాల వృద్ధిరాలు గంగిశెట్టి శకుంతలతో పాటు 80 సంవత్సరాలు పైబడిన సట్ల కృష్ణయ్య గౌడ్‌ను శాలువా కిప్ప ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పరికి రత్నం, సంగి రత్నయ్య, తిరుకోవల వైకుంఠం, రవి మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు మన జన్మహక్కు



నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త

18 సంవత్సరాలు పైబడిన ప్రతి యువతీ యువకులు ఓటు హక్కు మన జన్మహక్కుల భావించి తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని నల్లబెల్లి తహసీల్దార్ రాజేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రతి గ్రామంలో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బూత్ లెవల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీలలో ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి బూత్ లెవల్ అధికారులు ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యాలయాల నిర్వాహకులు పంచాయతీ కార్యదర్శులు, బూత్ లెవల్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యార్థిని

చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కాసాని కీర్తిప్రసన్న కేంద్ర మంత్రుల చేతుల మీదుగా గురువారం అవార్డును అందుకుంది. వీర్‌గాథ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని జాతీయ స్థాయిలో సత్తాచాటి విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. వీరికి గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని కీర్తిప్రసన్నతో పాటు గైడ్ టీచర్ కే.మాధవి పాల్గొన్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నర్సింగ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ సమక్షంలో బాలికను సన్మానించి నగదు రూపాయలు పదివేలతో పాటు బహుమతి ప్రశంస పత్రాన్ని అందించారు. వీరిద్దరు రిపబ్లిక్‌డే పరేడ్‌లో సైతం పాల్గొననున్నారు. కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం పట్ల జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీరావు, మరో ఉపాధ్యాయుడు అమాంచ రవికుమార్‌లకు హెచ్ఎం జయ అభినందించారు. గ్రామస్థాయి నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకు ప్రోత్సహించి సహకరించిన వారందరిని అభినందించారు.

## పోషకాహారంపై తల్లులకు అవగాహన సదస్సు



చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని పద్మాహారుచింతల్‌తండా గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో గురు వారం చిన్నారుల తల్లులకు సమావేశం నిర్వ హించారు. గర్భిణీగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రసవం అయ్యాక చిన్నారులకు అందించే పౌష్టికాహారం ఇతర ఆరోగ్య పోషణకు సంబంధించిన అనేక అంశాలపై అంగన్వాడీ టీచర్ దేవి వారికి వివరిం చారు. బాల్యం నుండే చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందివ్వా లని తద్వారా వారు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ప్రతి చిన్నారి క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన లాసాని కిషన్ గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. మృతుడు ప్రార్థివ దేహానికి నర్సంపేట బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో సర్పంచ్ పాశంపోషాలు, ఎంపిటిసి మోర్తాల రాజు, ఉపసర్పంచ్ బట్టు అరుణరవి, పాఠశాల చైర్మన్ కందికొండ రాజు, మోర్తాల రాజేశ్వర్‌రావు, కందికొండ లక్ష్మణ్, ఒల్లాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. లాసాని కిషన్ మృతిచెందారు. ప్రార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, కొల్లూరి రాజు, తొగరు గోవర్ధన్, రాజబాబు, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# ఉత్తమ సింగరేణీయన్‌గా సురేష్

## సింగరేణికి అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపు

*భూపాలపల్లి, జనవరి25, ప్రభాతవార్త*

ఉత్తమ సింగరేణీయన్‌గా జీఎం (కో ఆర్డినేషన్) ఎం సురేష్ ఎంపికయ్యారు. సింగరేణి వ్యాప్తంగా అత్యుత్తమంగా సేవలు అందించే అధికారులకు అభించే అత్యున్నత పురస్కారమైన ఉత్తమ సింగరేణీయన్ అవార్డుకు ఈ ఏడాది జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎం సురేష్‌ను వరించింది. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని ఏరియా నుండి ఒక్కో ఉత్తమ అధికారిని, అలాగే అన్ని ఏరియాల్లో కలిపి అత్యుత్తమ అధికారుల్లో ఒకరిని ఉత్తమ సింగరేణీయన్‌గా ఎంపిక చేస్తారు. ఈ ఏడాది ఈ ప్రతిష్టాత్మక పురస్కారంకు ఎం సురేష్ పేరును అవార్డుల కమిటీ సిఫార్సు చేసింది. గత 36 సంవత్సరాలుగా ఆయన కంపనీకి అందించిన విశిష్ట సేవలను, సమర్ధవంతమైన నాయకత్వ పటిమను గుర్తించి సింగరేణియన్‌గా ఎంపిక చేయటం విశేషం. 1987లో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీగా సింగరేణి సంస్ధలో చేరిన ఎం సురేష్ తన 36 సంవత్సరాల సర్వీస్‌లో 34 సంవత్సరాల పాటు బొగ్గు గనుల్లో ఉత్పత్తి విభాగాల్లో పనిచేశారు. ప్రస్తుతం ములుగు జిల్లా జంగాలపల్లిలో జన్మించిన ఎం సురేష్ అంచెలంచెలుగా జీఎం (కో ఆర్డినేషన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా, సింగరేణి సేవా సమితి వైస్ ప్రసిడెంట్‌గా భాద్యతలు



నిర్వహిస్తున్నారు. ఇల్లందు, రామగుండం 2, శ్రీరాంపూర్ ఏరియాల జీఎంగా పనిచేసి నూటికి నూరు శాతం రక్షణతో కూడిన లక్ష్యాలను సాధించటం జరిగింది. రక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పనిచేసిన నేపద్యంలో కేకే 5వ గని మేనేజర్‌గా, కోయగూడెం ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్‌గా ఆయన భారత రాష్ట్రపతి అవార్డును రెండు సార్లు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా నేషనల్ సేఫ్టీ అవార్డును అందుకున్నారు. అలాగే అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఏరియా స్ధాయిలో గత ఏడాది ఆగస్టు 15 సందర్భంగా సీఎండీ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా సీఎండీ ఎన్ బలరాం బెస్ట్ సింగరేణీయన్ అవార్డు గ్రహీత ఎం సురేష్‌ను ఘనంగా సన్మానం చేయనున్నారు.

# ఏరియా ఉత్తమ అధికారిగా వెంకట్రామిరెడ్డి

*భూపాలపల్లి, జనవరి25, ప్రభాతవార్త*





భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా కేటికే ఓసీపీ 02 ప్రాజెక్టు ఆఫీసర్ టి వెంకట్రామి రెడ్డి ఎంపికయ్యారు. అదే విధంగా ఏరియా నుండి బెస్ట్ సింగరేణీయన్‌గా కేటికే ఓసీపీ 03 సర్వేయర్ కావటి రమేష్‌ను ఎంపిక చేసినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. వీరు తమ విధులలో నైపుణ్యం ప్రదర్శించి క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సమర్ధతతో నిర్వహించి కంపనీలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయినట్లు తెలిపారు. వీరిద్దరిని కొత్తగూడెంలో జరిగే గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎండీ ఎన్ బలరాం సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

# పటిబండ్ల జయరాం కుటుంబానికి ఆర్ధిక సహాయం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



మండలంలోని మొరంపల్లి బంజర భవన నిర్మాణ సంఘం సభ్యుడు పాటిబండ్ల జయరాం గురువారం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. దీంతో భవన నిర్మాణ సంఘం కార్మికులు, యూనియన్ ఆర్ధిక సహాయంతో వారి కుటుంబసభ్యులకు రూ.18వేలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లేబర్ ఇన్సూరెన్స్ లేనివారు, లేబర్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, వారి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చే సహాయం వారి కుటుంబాలకు ఆర్ధిక సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు అలవాల సీతారాంరెడ్డి, గౌరవ సలహాదారుడు యన్నం వెంకటేశ్వరనాయుడు, యూనియన్ అధ్యక్షుడు బత్తుల వెంకట్రావు, కమిటీ సభ్యులు నగలూరి వీరారెడ్డి, చందునాయక్, పొందు దినేష్, ఏడుకొండలు, నాగేందర్, పండు, చిన్ని, తిరుపతయ్య, భవన కార్మికులు పాల్గొన్నారు.

# మృతుడికి నివాళులు అర్పించిన ఎలక్ట్రికల్ ఆర్టిజన్స్ యూనియన్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం కరెంటు ఆఫీసులో ఆపరేటర్‌గా పనిచేస్తున్న మేకల సర్వేశ్వరరావుకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ ఆర్టిజన్స్ యూనియన్ జిల్లా నాయకులు గురువారం సర్వేశ్వరరావు భౌతికకాయానికి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఈ ఏడాది ఉత్తమ కార్మికులు వీరే

*భూపాలపల్లి, జనవరి25, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా ఉత్తమ కార్మికులను సింగరేణి యాజమాన్యం ఎంపిక చేసినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ప్రతి ఏటా రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని జరిగే కార్యక్రమంలో ఉత్తమ కార్మిక కుటుంబాలను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఘనంగా సన్మానం చేయనున్నారు. కేటికే 1వ గనిలో హెడ్ ఓవర్‌మెన్ మహ్మద్ రాజ్‌మహ్మద్, జనరల్ మజ్దూర్ కాసర్ల శ్రీనివాస్, కేటికే 5వ గనిలో హెడ్ ఓవర్‌మెన్ ఈర రవీందర్, టెండాల్ బి కోమురయ్య, కేటికే 6వ గనిలో ట్రామర్ వద్దపల్లి భూమయ్య, ఫిట్టర్ హెల్పర్ మోతుకూరి బాలయ్య, కేటికే ఓసీపీ 03 అండర్‌గ్రౌండ్‌లో ఫోర్‌మెన్ గుగులోత్ రాజునాయక్, ఎస్‌డిఎల్ ఆపరేటర్ పూరేల్ల శ్రీనివాస్, కేటికే ఓసీపీ 02లో హెడ్ ఓవర్‌మెన్ గోపతి లచ్చులు, ఏసిఎం బి కుమారస్వామి, కేటికే ఓసీపీ 03లో జనరల్ మజ్దూర్ సోల్లేటి కృష్ణారెడ్డి, ఫిట్టర్ బాల్నేని మహేందర్‌రావు ఎంపికయినట్లు వెల్లడించారు.














# ఉత్తమ అర్చక రత్న అవార్డు గ్రహీత సాంబయ్య

*భూపాలపల్లి, జనవరి25, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన కర్నే సాంబయ్య ఉత్తమ అర్చక రత్న అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని నాచారంలోని ఎస్ఎస్ఏ జాతీయ కార్యాలయంలో జాతీయ అద్యక్షుడు నల్ల రాధాక్రిష్ణ ఆద్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును కర్నే సాంబయ్య అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోని గండమనేని శివయ్య మెమోరియల్ ట్రస్ట్ భవన్‌లో 17 రాష్ట్రాల నుండి 500 మంది డెలిగేట్స్, ప్రతినిధులు హాజరయ్యారు. గత 40 సంవత్సరాలుగా జంగమయ్యవారుగా పౌరోహిత్యం చేసుకుంటూ శ్రీ పార్వతి సమేత సరమ శివాలయం వజినపల్లిలో అర్చకులుగా సేవలు అందిస్తూ పౌరోహిత్యం అర్చక సంఘం తెలంగాణ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం కార్యదర్శిగా కొనసాగుతూ గొర్లవీడు చుట్టూ పక్కన గ్రామాల్లో పౌరోహిత్యం సేవలు చేస్తున్నారు. సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు ఎంఎం గౌతం, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్‌కుమార్, బిఎస్‌ఏ మెంబర్ వంగ కుమారస్వామి పాల్గొన్నారు.



# ఎస్సై రాజ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



సాకేతపురం (సారపాక)లో ఈ నెల 21,22వ తేదీల్లో సారపాక పురవీధుల్లో శోభాయాత్రను, ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్‌కు అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర మండల కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య రామ మందిరానికి సంబంధించిన చరిత్ర మొత్తం ముద్రించిన జాగృతి పుస్తకాన్ని వారికి బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ.సుబ్రహ్మణం, పీ.నాగభూషణశాస్త్రి, రాజశేఖర్, సాయికిరణ్‌శర్మ, జాదవుల గోవర్ధన్, పిచ్చయ్యనాయుడు, తిరుపతి రామారావు, ఓరుగంటి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు ఆయువుపట్టు





## ఆర్డీవో నర్సింహరావు

మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటుహక్కు ఆయువు పట్టులా నిలుస్తుందని తొర్రూరు ఆర్డీవో నర్సింహరావు అన్నారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు, మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి సీనియర్ ఓటర్లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండి యువతియువకులు నూతనంగా ఓటు నమోదు చేసుకొని ఎన్నికల్లో ఆ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు నిజాయితిగా దేశ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైందన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని దాని ప్రాధాన్యతను గుర్తించుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు రాజు, ఎస్సై శరత్, మున్సిపల్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## మండలస్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలి

మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు జన విజ్ఞానవేధిక ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలని జనవిజ్ఞానవేధిక మండల అధ్యక్షుడు బయ్య రామ్మోహన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీతారాంపురం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 11గంటలకు మున్సిపాలిటి కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్‌హాల్‌లో చెకుముకి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెకుముకి పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో సైన్స్ పట్ల అబిరుచులు పెరుగుతాయన్నారు. నేటి సమాజంలో ప్రతి విద్యార్థి విజ్ఞానశాస్త్రంపై మక్కువ పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పూల్‌చంద్, నోడల్ అధికారి అనితాదేవి, ప్రధానోపాద్యాయులు రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కన్వీనర్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మహబూబాబాద్, జనవరి25,ప్రభాతవార్త



మిషన్ భగీరథలో రిపేర్లు, తదితర అవాంతరాలు ఏర్పడ్డ సమయంలో నీటి సరఫరాల నిలిచిపోకుండా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం కమిషనర్ ప్రసన్నరాణితో కలిసి ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. నీటిసరఫరాకు అవాంతరాలు ఏర్పడిన సమయంలో ప్రత్యమ్నాయంగా ఏటిగడ్డతండాలో ఉన్న ఫిల్టర్‌బెడ్ ద్వారా నీటిసరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, వేసవిదృష్ట్యా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు అవాంతరాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, డిఈ ఉపేందర్, ఫ్లోర్‌లీడర్‌లు చిట్యాల జనార్ధన్, వెన్నం లక్ష్మారెడ్డి, సూర్నపు సోమయ్య, అజయ్‌సారధి, కౌన్సిలర్‌లు మార్నేని వెంకన్న, పద్మసీతారాంనాయక్, వెంకన్న, పోతురాజు, డౌలాగర్ శంకర్, ఎఈ సురేష్, అంబాల శివకుమార్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరాంకు ఎమ్మెల్సీ.. ఉద్యమానికి దక్కిన గౌరవం

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి25,ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమనాయకుడు ఆచార్య ప్రొఫెసర్ కొదండరాంకు ఎమ్మెల్యే రావడం ఉద్యమానికి దక్కిన గౌరవం అని తెలంగాణ ఉద్యమకారుడు శంతన్‌రామరాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ఉద్యమకారులకు తెలంగాణలో చీదరింపులు, చిత్కారాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ ద్రోహులు పదవులు అనుభవిస్తుంటే తీవ్ర మనోవేదనకు గురైయ్యామన్నారు. మార్పు కోసం యావత్ తెలంగాన ప్రజాణికం పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. తెలంగాణ ప్రజల్లో ఉద్యమకాంక్షను రగిల్చిన ప్రొఫెసర్ కొదండరాంకు ఎమ్మెల్సీ ఇవ్వడం సముచిత నిర్ణయం అన్నారు. ఎందరో విద్యార్థుల, మేధావుల బలిదానాలపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా అభివృద్ధి పరుస్తుందన్నారు. అదేవిధంగా ఉద్యమకారులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైంది

మహబూబాబాద్ రూరల్,జనవరి25,ప్రభాతవార్త



భారతదేశ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని ఇస్లావత్‌తండా గ్రామ సర్పంచ్ బొడ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని వృద్ధ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్థిక, సామాజిక అంశాల్లో సమనత్వాన్ని సాదించలేకపోయామని అంబేద్కర్ ఓటు ద్వారా గొప్ప అవకాశాన్ని కల్పించారని అట్టి ఓటును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అహ్మద్, వార్డు సభ్యులు బానోత్ శ్రీను, ఇస్లావత్ కేశ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి సమస్యలను పరిష్కరించాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి25,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి అన్నారు. పట్టణంలోని 36వార్డులో అభివృద్ధి కుంటుపడిందని నిరసిస్తూ గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 50కోట్ల నిధులపై మున్సిపల్ చైర్మన్ ఎందుకు మౌనం వాహిస్తున్నారని ప్రశ్నించారు. నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఎందుకు మున్సిపాలిటిని అభివృద్ధి చేయలేదన్నారు. గత మూడు రోజుల నుండి సిపిఐ ఆధ్వర్యంలో 23, 24, 25వార్డుల్లో నాలుగు బృందాలుగా నిరసనలు తెలుపడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మున్సిపాలిటి అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. ఇప్పటికైనా చైర్మన్ 50కోట్ల నిధులపై స్పందించాలని లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతూనె ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, చిరంజీవి, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, భాగ్యమ్మ, మంద శంకర్, నాగార్జున, రమేష్, శ్రీకాంత్, శ్రీను, నటరాజ్, బీదర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇల్లు కూల్చివేయడంతో వ్యక్తిపై కేసు నమోదు



మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బిసి కాలనీలో ఒ వ్యక్తి ఇల్లును కూల్చివేసిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు టౌన్‌పోలీస్‌స్టేషన్ ఇంచార్జ్ సిఐ రమేష్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం మున్సిపాలిటి పరిధిలోని బిసి కాలనీలో సర్వేనెంబర్ 274/4లో తిమిరిశెట్టి ప్రసాద్ అనే వ్యక్తి 2014సంవత్సరంలో కర్నావత్ రాధాబాయి వద్ద స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లునిర్మించుకున్నారు. అయితే ఇటీవల రాజు అనే వ్యక్తి అట్టి స్థలం నాదే అని అతని ఇంటిని బానోత్ విజయ్‌కుమార్‌కు చెందిన టిఎస్26సి8120నెంబరు గల జెసిబితో కూల్చివేయించాడు. విషయం తెలుసుకున్న బాధితుడు ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని ఇదేంటని ప్రశ్నించగా రాజు నిర్లక్ష్యంగా సమాదానం చెబుతూ అవసరమైతే చంపుతానని బేదిరించినట్లు తెలిపారు. అట్టి వ్యక్తి రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ సిఐ తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి25,ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హామాలి కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్‌లతో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. గురువారం సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాదించుకున్న 44కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లు తెచ్చిందని వెంటనే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని, 55సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో హామాలి యూనియన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, బత్తుల వెంకన్న, సముద్రాల వెంకన్న, రవి, లక్ష్మణ్, లాలు, జర్పుల వెంకన్న, ప్రవీణ్, సత్యం, మల్లయ్య, కాంతి, లచ్చు, హరి, మని తదితరులు పాల్గొన్నారు.

## కురవి పిహెచ్‌సిలో అన్నిరకాల వైద్యసేవలు అందించాలి

కురవి,జనవరి25,ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అన్నిరకాల వైద్య సౌకర్యాలు కల్పించాలని ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇకపూట ఆసుపత్రి మాత్రమే ఉందని 24గంటల ఆసుపత్రిగా అప్‌గ్రెడ్ చేయాలన్నారు. ఇద్దరు వైద్యులు, నలుగురు స్టాఫ్ నర్సులు ఉండాలన్నారు. లాబ్‌టెక్నిషియన్‌ను, కంప్యూటర్ ఆపరేటర్‌ను వెంటనే నియమించాలన్నారు. ఆసుపత్రికి అటెండర్‌ను, వాచ్‌మెన్‌ను నియమించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో వీదిలైట్లు ఏర్పాటు చేయాలని, మెయిన్ రోడ్డు నుండి ఆసుపత్రి వరకు సిసిరోడ్డు నిర్మించాలన్నారు. ఆపరేషన్ సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమశెట్టి మురళి, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోలిసోడా...గోవిందా..!

**-ప్రస్తుతం కనిపించని వైనం**

**-కూల్‌డ్రింక్స్ పుణ్యమా అని పలువురు**

**ఉపాధికి దూరం**

**-కూలీలుగా మారి బతుకుతున్న వైనం**

ప్రభాతవార్త-పరకాల:

దశాబ్దాల పాటు కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల దాహం తీర్చిన గోలిసోడా దాదాపు కనుమరుగైంది. మార్కెట్లోకి వెల్లువెత్తిన కూల్‌డ్రింక్స్ పుణ్యమా అని గత కాలపు తీపి గురుతుగా మిగిలిపోయింది. ప్రస్తుతం ఎక్కడో తప్ప గోలీసోడా కనిపించడం లేదు. ఫలితంగా గతంలో గోలిసోడాలను విక్రయించి పొట్టపోసుకున్న కుటుంబాలు ఆగమయ్యాయి. ఒకప్పుడు దర్జాగా బతికినా ప్రస్తుతం కూలీలుగా మారి పొట్టపోసుకుంటున్నాయి. చల్లని గోలిసోడాలకు మంచి గిరాకీ ఉండేది. రోడ్లవెంట, కాలనీల్లో ఎక్కడ చూసినా గోలిసోడా బండ్లు కనిపించేవి. చెక్కతో చేసిన ఓ పిడిలాంటి సాధనంతో గోలీని సోడాలోకి తోస్తే వచ్చే చప్పుడు వాడవాడలా మారుమోగేది. గోలిసోడా తయారీ, విక్రయాలతో పరకాల పట్టణంలో దర్జాగా బతికినవారంతా ప్రస్తుతం పట్టెడన్నం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అడ్డా కూలీలుగా మారి భారంగా కాలం వెళ్లదీస్తున్నారు. గతంలో గోలిసోడా తయారీ యంత్రాలు ఉండేవి. వీటి తయారీ సమయంలో పలు ప్రమాదాలు కూడా జరిగేవి. అనుక్షణం ప్రమాదం పొంచివుందని తెలిసినా డిమాండ్ దృష్ట్యా సోడాల తయారీ కొనసాగేది. ప్రత్యేక తోపుడు బండ్లపై సోడాలను పెట్టుకొని విక్రయించేవారు. కాలనీల్లో వెళ్లితే కచ్చితంగా గోలిసోడా తాగేవారు. ఎండాకాలంలో గిరాకీ మంచిగా ఉండడంతో కుటుంబాలు సంతోషంగా ఉండేవి. అభిరుచికి అనుగుణంగా సాధారణ సోడాలతో పాటు నిమ్మ, అల్లం, రంగు సోడాలు అమ్మేవారు.

**శీతల పానీయాలు రాకతో...**

ప్రపంచీకరణ ప్రభావం గోలిసోడాపై పడింది. రంగు రంగుల రూపాల్లో విభిన్న రుచులతో మార్కెట్లోకి శీతల పానీయాలు ముంచెత్తడంతో గోలిసోడా పతనం ప్రారంభమైంది. ఒకప్పుడు గోలిసోడా తాగితే అన్నం అరుగుతుందని నమ్మేవారు. కానీ క్రమేణా ఆ విశ్వాసమూ సన్నగిల్లడంతో తాగేవారు కరువయ్యారు. ఫలితంగా గోలిసోడా విక్రయాలపై ఆధారపడ్డ కుటుంబాలు వీధినపడ్డాయి. పలువురు అడ్డా కూలీలుగా మారితే, ఒకరి కింద పనులు చేయడం ఇష్టం లేక కొందరు మాత్రం అరకొరగా తయారు చేస్తున్న సోడాలను ఐస్ బాక్సుల్లో పెట్టుకొని రద్దీ ప్రదేశాల్లో విక్రయిస్తూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలో తమను ప్రభుత్వం ఆదోకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

తొర్రూరు వార్త

## ఘనంగా ఓటరు దినోత్సవం

నెల్లికుదురు, జనవరి 25, ప్రభాతవార్త



జనవరి 25ను పురస్కరించుకుని మండల కేంద్రంలో గురువారం ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవంను నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా ఓటరు దినోత్సవం ఆవశ్యతను తెలియచేసే నినాదాలతో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంనుండి అంబేద్కర్ సెంటర్‌వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా సీనియర్ సీటిజన్లను శాలువాలతో సన్మానించారు. ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు, తహాశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిడిఓ శేషాద్రీ, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేపి ఆధ్వర్యంలో నవ్‌మత్తత సమ్మేళన్

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చిత్రీకరిస్తూ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో నవమత్తత సమ్మేళనంలో విద్యా ప్రదర్శన నిర్వహించారు. గురువారం పట్టణంలోని గణపతి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పరిష్కరించుకొని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా జనవరి 25న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత రాజకీయాల్లోకి స్వచ్ఛందంగా రావాలని, ఓటు శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. యువత రాజకీయాల్లో పాల్గొని దేశానికి ఉపయోగపడే మంచి నేతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధాని మోది ఆధ్వర్యంలో దేశం ఎన్నో విధాల అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో ఓ మహత్తరర శక్తిగా మారుతున్నదన్నారు. అదేవిధంగా ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నచోట అవినీతి రహిత పాలన అందిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, డా. కాళిప్రసాద్‌రావు, డా. సిరింగి సంతోష్‌కుమార్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, రంజిత్, సదానందం, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, నాయకులు మార్త రాజభద్రయ్య, దుబాసి వెంకటస్వామి, పిట్ట వీరస్వామి, దార్న నారాయణదాస్, మెంతుల సురేష్, సుమంత్, సునిల్, విక్రమ్‌గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాల నాయకత్వంలో తరలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

పాల్వంచ అర్బన్, జనవరి 25 - ప్రభాతవార్త:

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాల్వంచనుంచి కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. గురువారం ఉదయం సుమారు 150 మంది కార్యకర్తలు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో బస్సుల్లో, కార్లలో వెళ్లి ఖర్గే సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కట్టా సోమయ్య, కిషన్, రాము తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ సమస్య నివారణలో పోలీసులకు సహకరించాలి : ఎస్సై

ములకలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:



ప్రతిఒక్కరూ తమ బాధ్యతను గుర్తెరిగి మసలుకుంటే అనేక సమస్యలను అధిగమించవచ్చని ఎస్సై రాజమౌళి అన్నారు. గురువారం రాత్రి జగన్నాధపురం దుకాణదారులకు ట్రాఫిక్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం మొత్తంలో జగన్నాధపురం సెంటర్ ఒకటే ట్రాఫిక్ సమస్యకు అలవాలంగా మారిందని, వ్యాపారులు రోడ్డును ఆక్రమించడం, రోడ్డుపై వాహనాలు నిలపడమే దీనికి కారణమన్నారు. వ్యాపారంలో పోటీతత్వం మంచిదే కానీ ట్రాఫిక్ సమస్యకు అది కారణం కాకూడదన్నారు. ఈ సమస్యను అధిగమించి ప్రమాదాలను నివారించడంలో ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, మసీద్ మహ్మదీయ మైనార్టీ అధ్యక్షులు ఎండి. ఉస్మాన్‌ఖాన్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, కానిస్టేబుల్ తిరుపతి, అంజి, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత ఉపాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో రెవెన్యూ, పోలీసు అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తిరుమలచారి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత, పలు శాఖల సిబ్బంది చేత ఓటరు నమోదు యొక్క ప్రతిజ్ఞ చేసి, భారతదేశంలో మానవునికి ఓటు ప్రధాన ఆయుధం అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుమలచారి, ఏఎస్ఐ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు ముత్తయ్య, వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, పొలుకొండ ప్రభాకర్, పలువురు బీఎల్‌వోలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## టిటిడి దేవస్థానం అఖండహరినామ సంకీర్తనలో పాల్గొన్న గార్ల భజన మండలి

గార్ల, జనవరి25 ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానంలో దేవస్థాన కమిటి నిర్వహించిన అఖండ రామనామ సంకీర్తనలో గార్ల రామనామ భజన మండలి పాల్గొని భజనకార్యక్రమం నిర్వహించారు. నిత్యం జరిగే అఖండ రామనామ సంకీర్తన నామస్మరణలో భాగంగా గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1గంట 30ని.ల నుండి 3గంటల 30ని.ల వరకు, తిరిగి రాత్రి 1.30గం. నుండి 3.30గం.ల వరకు ఆలయ ఆవరణలో నిర్వహించిన అఖండ రామనామ సంకీర్తనలో టిటిడి దేవస్థాన ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పుల్లఖండం రాంబాబు, గార్ల రామనామ భజన మండలి సభ్యులు స్వరలక్ష్మమ్మ, జక్కులపాండు రంగారావు, పర్చూరి కనకమ్మ, మాళోత్ మాణిక్యమ్మ, పుల్లఖండం కుమారి, పుల్లఖండం స్వర్ణ, కంతం లక్ష్మీ, బేతి సరోజిని, తదితర భక్తులు పాల్గొని భజన నిర్వహించారు. తొలుత ఏడుకొండ స్వామిని దర్శించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి చైర్మన్ పరామర్శ

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త

పరకాల పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు మడికొండ ఆనంద్ తల్లి శాంతమ్మ ఇటీవల మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కుటుంబం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని శాంతమ్మ మృతి తీర్చలేని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను, స్థానిక కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్, కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, 13వ వార్డు అధ్యక్షులు బొచ్చు సుమన్, నాయకులు తెలంగాణ కుమార్, దొమ్మటి బాబురావు, బొచ్చు అరున్, విజేందర్ పాల్గొన్నారు.

# కంకర పోసారు.. బిటి ఆపారు..!

### ముందుకు సాగని రోడ్డు పనులు

గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల అభివృద్ధి కొరకు, మౌళిక సదుపాయాల కల్పన కొరకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పనుల నిర్వహణలో జాప్యం కొనసాగుతోంది. ఏదో ఒక కారణాన్ని తెరమీదికి తెస్తు అటు అధికారులు ఇటు నిర్మాణ బాధ్యులు పనులు పూర్తి చేయడంలో కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు తలెత్తుతున్నాయి. మండలంలోని మచ్చర్ల శివారులో ఉన్న పాతమచ్చర్ల గ్రామం వరకు మంజూరైన బిటి రోడ్డు పనుల్లో కూడా ఇదే జాప్యం కొనసాగుతోంది. మచ్చర్ల గ్రామం ద్వారా మట్టెవాడ గ్రామానికి వెళ్లే రహదారి నుండి పాతమచ్చర్ల మీదుగా మల్లిఖార్జున గుట్ట వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు 2022-23 సంవత్సరానికి గాను ఎస్‌టిఎస్‌డిఎఫ్ గ్రాంటు కింద రూ.1.70 కోట్ల అంచనా వ్యయంతో పనులు మంజూరు చేసారు. ఈ రోడ్డు పనులు ప్రారంభించే దిశగా తొలుత కొంత జాప్యం జరగగా మూడు మాసాల క్రితం రోడ్డు నిర్మాణం కొరకు తొలి దశగా కంకర పోసి చదను చేసారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఈ రోడ్డుపై బిటి వేసే పనులు ప్రారంభం కాలేదు. ఈలోగా వాహనాల రాకపోకలతో కంకర కాస్తా చెల్లాచెదురుగా మారిపోతోంది. దీంతో ద్విచక్రవాహనాలతో పాటు ఈ మార్గంలో వెళ్లే ఇతర వాహనదారులు కూడా ఇబ్బందులు పడాల్సివస్తున్నది. పనుల వేగం పెంచే దిశగా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే అటవీశాఖ అభ్యంతరాలున్నాయంటూ ఇంజనీరింగ్ అధికారులు సాకు చూపిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో కూడా సంబంధిత కాంట్రాక్టర్‌కు నిర్మాణ పనుల వల్ల కొంత ఆలస్యం జరుగుతున్నదని మరోమాటగా చెపుతున్నారు. ఇందులో ఏది వాస్తవమనేది ప్రశ్నార్ధకంగా మారింది. రోడ్డు పొడవునా బిటి నిర్మాణం కొరకు కంకర పోసినపుడు అటవీశాఖ వారికి లేని అభ్యంతరం బిటి వేసేటప్పుడు ఎందుకుంటు oదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు కాంట్రాక్టర్ వెంట పడి పనులు చేయించవలెకనే సాకులు చెపుతున్నారని ఆరోపిస్తున్నారు.

బిటి పనులు వెంటనే ప్రారంభించాలి: తుడుందెబ్బ మచ్చర్ల రోడ్డు నుండి పాతమచ్చర్ల



మీదుగా మల్లిఖార్జున గుట్ట వరకు ఐటిడిఎ ద్వారా మంజూరైన బిటి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి కంకర పోసిన తర్వాత బిటి వేయడంలో జాప్యం చేయడం సరైంది కాదన్నారు. ఇంజనీరింగ్ అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించి బిటి పనులు ప్రారంభించాలని, లేకుంటే దీనిపై ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. అటవీశాఖ అభ్యంతరాలున్నాయన్న మాట వాస్తవం కాదన్నారు.

# మిర్చి కొనుగోళ్లు ప్రారంభించాలి

కేసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభించాలని స్థానిక రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఎఎంసి ప్రత్యేకాధికారి అమరలింగేశ్వర్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేసారు. వినతిపత్రం పరిశీలన తర్వాత ఆయన స్థానిక వ్యాపారులతో, రైతు సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు పలు షరతులు పెట్టారు.



వ్యాపారస్తులు మిర్చి కొనే ముందు రెండు శాతం కమీషన్‌ను నిలిపివేయాలని, గన్ని సంచి ఖరీదును రైతులకు డబ్బులు అందజేయాలని, తూకంలో 100 గ్రాములతో సహా లెక్క కట్టి రైతులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేసారు. దీనికి సంబంధించి ఎలాంటి నిర్ణయాలు తీర్మానం జరగనందున మిర్చి కొనుగోళ్ల వ్యవహారం ప్రశ్నార్ధకంగా మారింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొబ్బల యాకుబ్‌రెడ్డి, అభ్యుదయ రైతు సంఘం అధ్యక్షుడు పోలేపల్లి చెన్నారెడ్డి, కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, డైరెక్టర్ మద్ది శ్రీనివాస్‌రెడ్డి, జైకిసాన్ రైతు సంఘం నాయకులు పలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గంట దామోదర్‌రెడ్డి, మార్తినేని పాపారావు, వ్యాపారస్తులు, ఛాంబర్‌ఆఫ్ కామర్స్ చైర్మన్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, చిదురాళ వసంతరావు, శ్రీరాం కిరణ్, బాజ్జి, సందీప్, పట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త



ప్రభుత్వ సిఎంఆర్ నిబంధనలు పాటించని రైసు మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. మండలంలోని రైసు మిల్లుల్లో 2022-23 సంవత్సరానికి గాను ప్రభుత్వం ఆదేశించిన విధంగా ఇచ్చిన గడువులోగా సిఎంఆర్ పెట్టకుండా కొంతమంది రైసుమిల్లర్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌కు కూడా గురువారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండలంలోని రైసుమిల్లుల నిర్వహణ, స్టాక్ రిజిష్టర్ల నిర్వహణ, ధాన్యం నిల్వలపై పారదర్శకంగా విచారణ చేపించాలని కోరినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిఎంఆర్ ఇవ్వని మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేసారు. పిడిఎస్ రైస్ రిసైక్లింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజా పౌరసరఫరాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు.

# గౌడసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రంరూరల్,జనవరి25,ప్రభాతవార్త

కల్లుగీత కార్మికసంఘం 2024క్యాలెండర్‌ను గురువారం మండలంలోని కల్వల గ్రామంలో సంఘం రాష్ట్రకమిటీ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు గ్రామ సొసైటి అధ్యక్షుడు ఒరుగంటి వెంకన్న, సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్యాలెండర్ తయారికి సహకరించిన సంఘం కుటుంబ సభ్యులకు, రాష్ట్ర, మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే ఐక్యతను కొనసాగించి కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందించాల్సిన హక్కులను సాధించుకుంటామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కౌండిన్య సంక్షేమసంఘం అధ్యక్షుడు చింతనూరి చిన్నవెంకన్న, గీత కార్మికులు కృష్ణమూర్తి, వీరస్వామి, యాకన్న, గుట్టయ్య, దినేష్, శ్రీనివాస్, విష్ణు, రాజయ్య, నారాయణ, బిక్షం, రాజయ్య, గణేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## గూడూరులో జాతీయ ఓటరు దినోత్సవం



గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈమేరకు గూడూరులో పాఠశాల విద్యార్ధులతో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అదే పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించి ఓటర్లను ఉత్సాహపరిచారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గూడూరుకు చెందిన సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, డిటి కోమల, హెచ్‌ఎం భిక్షపతి, బిఎల్‌ఓలు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## ఆదివాసీ పూజారులకు పెన్షన్ ఇవ్వాలి

గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజన జాతరల్లో పని చేసే పూజారులకు, శివసత్తులకు ప్రభుత్వ పెన్షన్లు మంజూరు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరులో గురువారం నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రెండేళ్లకొకసారి జరిగే ఆదివాసీ ఆరాధ్య దైవాలైన సమ్మక్క, సారాలమ్మ జాతరలను మేడారంతో పాటు పలు ప్రాంతాలలో నిర్వహిస్తారని, అదే విధంగా గుండెడులో మునలమ్మ జాతర నిర్వహిస్తున్నారని అన్నారు. అదేవిధంగా గూడూరు మండలంలో వట్టెవాగు, గబ్బిలాలమడుగు వద్ద రెండు చోట్ల కూడా సమ్మక్క జాతర జరుగుతుందని ఈ జాతరల్లో తల్లులకు పూజలు చేసే ఆదివాసీ పూజారులు, భక్తులకు తల్లుల మహిమను తెలిపే శివసత్తులు పవిత్రంగా భక్తి శ్రద్దలతో ఉపవాసాలు ఉంటూ తల్లులకు సేవలు చేస్తుంటారన్నారు. భక్తుల శ్రేయస్సు కోరుతూ ప్రతి నిత్యం పూజలు జరిపే పూజారులు, శివసత్తులు జాతర జరిగే కాలంలో ఉపాధికి దూరమవుతూ ఆర్ధిక ఇబ్బందులను ఎదుర్కొంటారని, ఇలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి దూపదీప నైవేద్యాల కొరకు ప్రతి పూజారికి, శివసత్తులకు నెలకు రూ.7వేల చొప్పున ప్రత్యేక పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవైసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏలీయా

కేసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అమీనా పురంకు చెందిన వెల్పుగొండ ఏలీయా ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కేసముద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఏలీయాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవైసి మండల అధ్యక్షుడు వల్లందాసు రవి, నాయకులు సోమారపు మదార్, పందుల సంజీవ, మంద సాయిబాబా, అన్నెపాక వెంకన్న, ఐత సారయ్య, మిట్టగడుపుల ఆదాం, జల్లె యాకాంబరం, పోలేపాక నాగరాజు, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలి

మొదటి పేజి తరువాయి :

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ ఫర్ ష్యూర్' పేరుతో అనేక కార్య క్రమాలు నిర్వహించామని తెలిపారు. ఫలితంగా సుమారు 20వేల మంది యువ ఓటర్లు ఓటు హక్కు నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. అలాగే జిల్లా సీనియర్ సిటిజన్స్ 13వేల వరకు ఉన్నారని, వీరు కూడా తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటింగ్





శాతం పెంచారని అభినందించారు, రానున్న ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వచ్చే ఎనికల్లో ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ అందించిన సందేశాన్ని ప్రదర్శించి, కార్యక్రమంలో పాల్గొన్న వారితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియో గించుకున్న సీనియర్ సిటి జన్స్ ను ఘనంగా సన్మానించారు. అలాగే తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువ ఓటర్లకు ఎపిక్ కార్డ్లను అందజేశారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు, గత ఎన్నికల్లో ఓటరు చైతన్యంపై విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టిన అధి కారులకు, సిబ్బందికి కలెక్టర్, కమిషనర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంజీఎం కూడలిలో ఓటరు చైతన్యంపై విద్యా ర్థులు నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ అకట్టు కుంది, అంతకుముందు బల్దియా ప్రధాన కార్యా లయ ఆవరణలో ఓటరు అవగాహన ర్యాలీని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎంజీఎం వరకు కొన సాగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర అశ్విని తానాజీ వాకడే, డీఈఓ వాసంతి, పరిశ్రమల శాఖ జీఎం నర్సింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది

మొదటి పేజి తరువాయి :

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకో వాలన్నారు. వయోవృద్ధులకు, దివ్యాం గులకు ప్రభుత్వం ఓటుహక్కు వినియో గించు కునేందుకు సులభ తరమైన మా ర్గాలను తీసు కుంటు న్నట్లు తెలిపారు. జాతి, కులం, మతం వంటి తార తమ్యాలు లేకుండా ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతా వరణంలో ఓటు హక్కు వినియో గించుకునే విధంగా భారత ఎన్నికల కమిషన్ చర్యలు తీసు కుంటు న్నట్లు తెలియ జేశారు. ఓటు విశిష్టతపై నిర్వహించిన వ్యాస రచన, వకృత్వ పోటీలలో గెలు పొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేసి అభి నందించారు. అనంతరం 18సంవత్సరాలు నిండిన యువ ఓటర్లకు ఓటు గుర్తింపు కార్డు లను అందజేశారు. ఈ సందర్భంగా నిష్పక్ష పాతంగా ఉంటూ సుదీర్ఘ కాలంగా ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియో గించుకుంటూ ఉన్న వృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్, రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఎలక్షన్ విభాగం అధికారులు పవన్, దివ్యాంగ, వృద్ధుఓటర్లు తదితరులు పాల్గొన్నారు.




# గణతంత్ర వేడుకులకు సర్వసిద్ధం

మొదటి పేజి తరువాయి :

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయలలో ఈ వేడుకులను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఖిలా వరంగల్ కుష్మాల్ ఆవరణలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కుష్మాల్ ఆవరణలో





ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జాతీయ పతకాన్ని ఎగుర వేస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన అధి కాలు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. గరు వారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**విద్యుత్ కాంతులతో ఏర్పాట్లు**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలను అందంగా అలం కరించారు. అలాగే విద్యుత్ బల్బులు ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్, తదితర ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్‌కాంతులతో విరజిమ్ము తున్నాయి.

## ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి

మొదటి పేజి తరువాయి :

పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గ ఓటర్ జాబితా తయారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులకు గతంలో ఓటు హక్కు ఉన్న కూడా మళ్లీ తప్పని సరి నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఓటింగ్ శాతం నమోదు విషయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయం చాలా అవసరమని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు నిర్వ హించేందుకు వరంగల్ జిల్లాకు సంబంధించి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఆర్డీవో వాసుచంద్రను నియమించామని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈవీ శ్రీనివాస్, నాగేశ్వరరావు, వరంగల్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సిఎండిని కలసిన మాజీమంత్రి బలరాంనాయక్

మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త



రాష్ట్రంలో ఇటీవల సింగ రేణి నూతన సిఎండిగా బాధ్య తలు స్వీక రించిన నేనావత్ బలరాం నాయ క్‌ను మాజీ కేంద్ర మంత్రి పొరిక బలరాం నాయక్ గురువారం హైద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు

## ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ తో కలిసి పాల్గొన్న కార్యక్రమంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ విధి విధానాల గురించి అందరికీ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల బిఎల్ఓల పనితీరు అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికలలో సైతం పనిచేయాలని సూచించారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరి గిందని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పీఓ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమీషన్ కీలక పాత్ర పోషిస్తుందని, ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, డిఎస్పీ రవీందర్, తహసీల్దార్‌లు, డిటీలు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



గణతంత్ర దినోత్సవ వేడు కలను పురష్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడే గణతంత్ర దినోత్సవ వేడుక ల ఏర్పాట్లను గురువారం పరిశీలించారు.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమి తుల య్యారు. ఆయన నియా మకాన్ని గవర్నర్ తమిళసై అమో దించారు. అంతకుముందు జనార్ధన్ రెడ్డి ఈ పదవిలో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆయన రాజీనామా చేశారు. దీంతో సర్కార్ మహేందర్ రెడ్డి పేరును ప్రతిపా దించగా గవర్నర్ తమిళసై ఆమోదం తెలిపారు.

